వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 30, డిసెంబర్ 2022 | 16 పేజీలు

# పిహెచ్‌సీని పరిశీలించిన కేంద్ర బృందం



2లో...



# రయ్..రయ్..

### బాబోయ్ మైనర్ డ్రైవింగ్
### యథేచ్ఛగా వాహనాలు నడుపుతున్న మైనర్లు
### ప్రమాదం జరిగితే తండ్రిపై కేసు

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి: రయ్..రయ్..మంటూ మైనర్లు రోడ్లపై దుమ్ము రేపుతున్నారు.. వారి వాహనాల వేగానికి పాదచారులు, ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తుతున్నారు..మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని చట్టాలు చెబుతున్నా అవి కొంతమంది మైనర్ల తల్లిదండ్రులకు పట్టడం లేదు..తమ బిడ్డ బండి తోలుతున్నాడనే మురుపే తప్పు జరగరానిది జరిగితే ఎదుర్కోనే పరిణామాలపై ఆందోళన పడటం లేదు. దీంతో రోడ్లపై మైనర్లు దూసుకుపోతున్నారు..పోలీస్ నిఘా గట్టిగా ఉన్నా పుంత రోడ్లు, గ్రామీణ రహదారుల్లో వీరి దెబ్బకు అందరూ హడలిపోతున్నారు..వేగాన్ని అంచనా వేయకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు గురవుతున్నారు. ముందుగా తల్లిదండ్రులు రవాణా చట్టంపై అవగాహన పెంచుకోవాలి.

2లో...

# నిర్లక్ష్యపు నీడలో..
# విద్యాశాఖ



2 లో..

### విద్యార్థుల చదువులు గాలికి వదిలేసిన విద్యాశాఖ
### సెలవుల పేరుతో ఒకే రోజు ఐదుగురు ఉపాధ్యాయులు డుమ్మా
### సమయ పాలన పాటించని మరికొంతమంది ఉపాధ్యాయులు
### విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో పడవేస్తున్నారు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ఈ విద్యా సంవత్సరం ఏప్రిల్ నెలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఇలాంటి సమయంలో 10వ తరగతి విద్యార్థులతో పాటు 9,8 ఇతర తరగతుల విద్యార్థులకు సమయానికనుగుణంగా విద్యా బోధన చేస్తే గాని ఏప్రిల్ సమయానికి కొంతైనా మెరుగైన ఫలితాలు విద్యార్థులు సాధిస్తారు.



2 లో..

## మన ఊరు మన బడి పథకంపై అడిషనల్ కలెక్టర్ సమీక్షా

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** మన ఊరు మన బడి పథకం క్రింద కేటాయించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎస్ఎంసి చైర్మన్లు, ఎంఈవో, ఎంపిడివో, ఏపీవో, ఇంజనీరింగ్ విభాగం, ఏఈ, డీఈలతో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సమావేశం నిర్వహించారు.

# జిల్లా కేంద్రంలో
# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియా, పల్లెప్రకృతివనం, హన్మకొండ రోడ్డులోని వైకుంఠధామం, నర్సరీలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ క్రీడాప్రాంగణాలు, నర్సరీలు, మెయింటెనెన్స్ సరిగా చేయాలని, నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తిచేసి సిద్ధంగా ఉండాలన్నారు.



2లో...

# నిర్లక్ష్యపు నీడలో విద్యాశాఖ

మొదటి పేజీ తరువాయి...

వచ్చే నెలాఖరులో కల్లా 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు పూర్తి కావాలి. కానీ కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు వారికి ప్రభుత్వం కేటాయించిన సెలవులను ఇదే సమయంలో వినియోగించుకోవాలని చూస్తున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు పరీక్షలు సమయం దగ్గర పడుతున్న విషయం తెలిసినప్పటికీ పేద పిల్లల భవిష్యత్తుపై ఆలోచన చేయకుండా సెలవులు పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తునారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న కొంతమంది ఉపాధ్యాయులు సెలవుల పేరుతో పాఠశాలలకు రాకుండా నిర్లక్ష్యం చూపుతూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి పడవేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఇదే పాఠశాలలో కొంతమంది ఉపాధ్యాయులు సెలవు పెట్టకున్నా అందులో పనిచేసే కొంతమంది ఉపాధ్యాయులకు నేను ఈరోజు రావడం లేదు ఒకవేళ వస్తే మధ్యాహ్నం సమయంలో వస్తానని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పాఠశాలకు సకాలంలో హాజరు కాకుండా ఉంటున్నారన్నారు. ముఖ్యంగా జిల్లా విద్యాశాఖకు పూర్తి స్థాయిలో అధికారులు లేకపోవడం మరోప్రక్క ప్రతిరోజు పాఠశాలలకు ఉపాధ్యాయులు వెళ్తున్నారా లేదా? అనే పర్యవేక్షణ చేసే విద్యాశాఖాధికారుల నిర్లక్ష్య లోపం ఉందనే చెప్పడానికి పర్వతగిరి ప్రభుత్వ పాఠశాలే దీనికి ఉదాహరణ. మరికొంతమంది ఉపాధ్యాయులు పాఠశాల ప్రారంభమయ్యే సమయానికి వచ్చి విద్యార్థులతో ప్రార్థనా గీతాలు చేయించాలి. కానీ అందులో ఒకరిద్దరు ఉపాధ్యాయులు మాత్రమే సమయానికి వచ్చి మరికొంతమంది సమయానికి రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇలాంటి వారిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి శాఖాపరమైన చర్యలు తీసుకుంటే గాని ఇలా జరగకుండా ఉంటుందని పలువురు అధికారులను కోరుతున్నారు.



**ఉపాధ్యాయుల పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు...** పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు.. ప్రతి విద్యా సంవత్సరం ప్రభుత్వాదేశాల మేరకు ఆయా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విద్యాశాఖ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ, తండాలలో వారం రోజుల పాటు ప్రతి ఇంటికి వెళ్లి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ మీ పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, ఈ విద్యా సంవత్సరం ఆంగ్లబోధన కూడా మన ప్రభుత్వ పాఠశాలలో ఉంటుందని దీంతో పాటు పౌష్టికాహారమైన కూరగాయలతో మధ్యాహ్న భోజనం ఉంటుందని చెపుతూ పేద పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సాహం చూపుతున్నారు. కానీ ఉపాధ్యాయుల పిల్లలకు మాత్రం ప్రభుత్వ పాఠశాలలో నేర్పే బోధన ఏమాత్రం బాగుండదని కార్పోరేట్ స్థాయి పాఠశాలలకు లక్షల్లో ఖర్చు పెట్టి పంపిస్తారు. అందుకే మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదవడం లేదనే నిర్లక్ష్యంతో పేద పిల్లలకు చదువు వచ్చినా రాకున్నా పర్వాలేదని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

# మన ఊరు మన బడి పథకంపై అడిషనల్ కలెక్టర్ సమీక్షా

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు మన బడి పనులను ప్రతి పాఠశాలలో జరుగుతున్న పనులు ఆలస్యం అవుతున్న కారణంగా, అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యవేక్షించి మండలాల వారిగా ఆత్మకూరు 1, దామెర 2, ధర్మసాగర్ 2, ఎల్కతుర్తి 1, హన్మకొండ 4, హసన్‌పర్తి 2, ఐనవోలు 1, కమలాపూర్ 2, కాజీపేట 4, నడికూడ 2, పరకాల 2, శాయంపేట 1, వేలేరు 2,. చొప్పున ఎంపిక చేసిన మోడల్ స్కూల్స్‌లలో మొత్తం 28పాఠశాలల్లో పనులన్నింటిని సత్వరమే పూర్తి చేసి పూర్తి అయిన పనులన్నింటిని సత్వరమే పూర్తి చేసి, పూర్తి అయిన పనులకు వెంటనే ఎంబి రికార్డు చేసి, బిల్స్ అప్రూవ్ చేయించుకోవాలన్నారు. వర్క్స్ పూర్తి అయిన వెంటనే పెయింటింగ్ చేసి పూర్తి అయిన మొత్తం 28 మోడల్ స్కూళ్లను జనవరి 7వ తేదిలోగా ప్రారంభోత్సవంనకు సిద్ధం చేయాలని ఆదేశించారు. లేనిచో షోకాజ్ నోటీసులు ఇస్తామన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు సర్పంచులతో సమన్వయము చేసుకొని పనులు త్వరగా పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ హై, డీఎండబ్ల్యూవో శ్రీనివాస్, జీఎం డీఐసి హరిప్రసాద్, జడ్పీసీఈవో



వెంకటేశ్వర్‌రావు, డీసీవో నాగేశ్వర్‌రావు, డీపీవో జగదీశ్వర్, డీడబ్ల్యూవో సబితా, డీఎల్‌పీవో కల్పన, డీడీ ఎస్సీ కార్పొరేషన్ మాధవిలత, సీపీవో సత్యనారాయణరెడ్డి, డీవీఎహెచ్వఓ డా.నారాయణ, డీడీ రాంరెడ్డి, ఈఈ రాజం, స్పెషల్ ఆఫీసర్లు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సీని పరిశీలించిన కేంద్ర బృందం

మొదటి పేజీ తరువాయి...

**కాటారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జాతీయ నాణ్యత ప్రమాణాల పరిశీలన కేంద్ర బృందం పరిశీలించారు. ఆసుపత్రిలోని 6విభాగాలైన ఔట్ పేషేంట్, ప్రెగ్నెంట్ అండ్ డెలీవరీస్ సర్వీసెస్, లాబరేటరీ సర్వీస్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, ఫార్మసీ సర్వీస్ విభాగాలను కేంద్ర బృందం సభ్యులు డా.కీర్తి ఉదయ్, సకిలలు పరిశీలించి వివరాలు సేకరించి రిజిష్టర్ చేసుకున్నారు. వారితో పాటు జిల్లా వైద్యాధికారి డా.ధనసరి శ్రీరాం, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.కొమురయ్య, పిహెచ్‌సీ వైద్యాధికారి డా.రామారావు, డిస్ట్రిక్ట్ క్వాలిటీ మేనేజర్ డా.భాను కుమార్, ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారిణీ డా.శ్రీదేవి, ఎన్‌విసిబిడిసి ప్రోగ్రాం అధికారిణీ డా.ఉమాదేవి, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ చిరంజీవి, సపోర్టింగ్ వైద్యాధికారులు డా.గోపినాథ్, డా.పావని, డా.జగదీష్‌లు ఉన్నారు.



## జిల్లాకేంద్రంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మొదటి పేజీ తరువాయి...

వైకుంఠధామంలో బయో ఫినిషింగ్ ఏర్పాటు చేసి వాటర్ విద్యుత్ సౌకర్యాలు కల్పించాలన్నారు. నగరంలో శ్మశానవాటికలో సమస్య గురించి ప్రజలకు ఆయనకు వివరించగా సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించాలని సూచించారు. నగర అభివృద్ధికి అధికారులకు కేటాయించిన పనులను విధిగా ఎలాంటి డివియేషన్ లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జనగామ మున్సిపల్ కమిషనర్ జె.రజిత, డీఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రయ్..రయ్..

మొదటి పేజీ తరువాయి...

మైనర్లకు బైక్ ఇచ్చి జరగరానిది ఏదైనా జరిగితే తండ్రిపై కేసు నమోదు చేస్తారు..అంతే కాదు శిక్ష కూడా ఉంటుంది..వాహనం ఇచ్చే ముందు అర్హులా కాదా అనేది తెలుసుకోవాలి. దీనిపై రవాణా శాఖ అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లలు మారం చేయడం, గారం చేస్తున్నారని బైక్ ఇచ్చి వారికి ఆపదలో నెట్టుతున్నారు కొంతమంది తల్లిదండ్రులు. గోతుల రోడ్లపై రయ్ రయ్ మంటూ వెళుతూ ప్రమాదం భారిన పడుతున్నారు. ప్రమాదాల భారిన పడటమే కాకుండా ఇతరులను ప్రాణాల మీదకు తెస్తున్నారు. మైనర్లు వాహనం నడిపి ఇతరుల మరణానికి కారణమైతే జువైనల్ యాక్ట్ కింద కేసు విచారించి వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో పాటు రూ.25వేలు జరిమానా విధిస్తారు. వాహనం ఇచ్చిన తండ్రికి 3ఏళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

**బండి నడిపేందుకు వీరు అర్హులు..:** 1988చట్ట ప్రకారం వాహనం నడిపేందుకు వయస్సు 18ఏళ్లు నిండి ఉండాలి. ఇంజన్ సామర్థ్యం 50సిసి మించరాదు. వాహనం ఎవరి పేరునా ఉంటే వారే నడపాలి. 18ఏళ్లు నిండిన వారు నిబంధనలకు విరుద్ధంగా వాహనం నడిపి ఒకరి మృతికి కారణమైతే కేసు నమోదు చేసి వారిని జువైనల్ హోమ్‌కు తరలిస్తారు. తండ్రిపై హత్యానేరం కింద కేసు నమోదు చేస్తారు. దీనికి ఏడాది నుండి 3ఏళ్లు జైలు శిక్ష ఉంటుంది. వాహన రిజిస్ట్రేషన్ రద్దవుతుంది.

తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే కేసు..: 18ఏళ్లు నిండని యువత వాహనాలు నడిపేందుకు అనర్హులు. తెలిసి తెలియని వయసులో వారికి తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి వారే బాధ్యులుగా నిలుస్తారు. పిల్లలకు వాహనాలు నడుపడంపై సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రమాదాలకు కారణం అవుతున్నారు. అటువంటి వారిపై 304కింద కేసు నమోదు చేస్తారు. ఇటువంటి వాటిపై మైనర్లకు అవగాహన కల్పించి వారికి వాహనాలు ఇవ్వకపోవడం మేలనే విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించాలి.

## 'లక్ష్మీదేవిపల్లి పీఎస్'కు

# ఫస్ట్‌ర్యాంక్

**- ఉత్తమ పోలీస్ స్టేషన్ జాబితాలో మనమే నంబర్‌వన్**

**- డీజీపీ చేతుల మీదుగా అవార్డును అందుకున్న ఎస్సై ప్రవీణ్**

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు అందిస్తున్న సేవలు, లాఅండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేయడంలో ఇలా అన్ని విధాలుగా అన్నింటా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ బెస్ట్‌గా నిలిచింది. ఫస్ట్‌ర్యాంక్ సాధించింది... రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో టాప్‌గా ఉంది. ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా ప్రవీణ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మార్చేశారు. స్టేషన్ పరిధిలో క్రైం రేట్‌ను తగ్గించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఆయన ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కేటగిరి -2 (151 టూ 250 ఎఫ్ఐఆర్‌ల కేటగిరి)లో రాష్ట్రంలో ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి ఈ నెల 27న జరిగిన జూమ్ మీటింగ్‌లో ప్రకటించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్, సిబ్బందిని అభినందించారు. రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, కేసుల దర్యాప్తు, ఖచ్చితమైన విశ్లేషణ, నేరాల నివారణ, సమర్ధవంతమైన విచారణ, ప్రొయాక్టివ్ పోలీసింగ్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మొదలైన రక్షణ క్రియాత్మక రంగాల్లో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా పలు ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని పలు కేటగిరిల్లో పోలీస్ స్టేషన్లను ఎంపిక చేయడం జరిగింది. ఇందులో మన లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ మొదటి స్థానంలో ఉండటం జిల్లాకు గర్వకారణమంటూ పోలీస్ ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.



# డైనింగ్ హాల్ పనులను ప్రారంభించిన సర్పంచ్

**నెక్కొండ, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
నెక్కొండ మండలం అలంఖానిపేట మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ యూపిఎస్ స్కూల్ నందు కిచెన్ సెడ్స్ టాయ్ లెట్, డ్రైనింగ్ హాల్‌కు సంబంధిత ఎఇ రాజ్‌కుమార్ సమక్షంలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, నెక్కొండ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యఓఉలు రవి, మండల ఎంపిటిసిల



ఫోరం అద్యక్షులు కర్పూరపు శ్రీనివాస్ మాజీ స్టేట్ మార్క్‌ఫైడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య హైస్కూల్ చైర్మన్ న్యాల చంద్రయ్య, ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, వార్డు మెంబర్లు, చీకటి యాకలక్ష్మి, ఉపేందర్, పసునూటి వెంకన్న, డెక్క శోభ రాణిబాబు, పంచాయతీ కార్యదర్శి మదు, స్కూల్ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ మంగిశెట్టి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాదర్‌పేటలో ఉచిత పశువైద్య శిబిరం

**చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని చేపట్టారు. విజయ డైరి సహకారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన శిభిరానికి తగిన స్పందన లభించింది. ఉచిత గర్భకోశ వ్యాది నివారణ శిబిరంతో పాటు రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి పశువులకు సంబందించిన ఉచిత మందులను అందించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పంటల సాగుతో పాటు పాడి పరిశ్రమపై దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు ప్రభుత్వం నుండి తగిన ప్రోత్సాహం సహకారం ఉంటుందన్నారు. ఇలాంటి శిబిరాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



పశువైద్యులు మంజిలాల్, హరీష్‌రెడ్డి, రాధిక, గోపాలమిత్ర, సూపర్‌వైజర్ జహంగీర్, జెబివో శ్రావణ్‌కుమార్, విజయడైరి ఇంచార్జి రాజ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, బుచ్చయ్య, ప్రసాద్, రమేష్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# కొత్తకొండ హుండీ ఆదాయం 4 లక్షలు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 29:**
కొత్తకొండ వీరభద్ర దేవస్ధానం హుండీ లెక్కింపు జరిగిందని ఆల య ఈవో కిషన్ రావు తెలిపారు. గురువారం రోజున దేవాలయం ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్సె పెక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కొత్తకొండ దేవస్ధానం హుండీ లెక్కింపు ద్వారా 4 లక్షల 81 వేల ఐదు వందల 30 రూపాయలు లెక్కింపు ద్వారా ఆదాయం ఉదయం వచ్చిందని ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి కుమారస్వామి, ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, అభివృద్ధి కమిటి సభ్యులు ఏలూర్తి ప్రభాకర్, శ్రీ శైలం మాదాపూర్ సతీష్, నాగబోయిన రవి పోలీస్ సిబ్బంది నాగేశ్వరరావు, శోభన్ బాబు, యూనియన్ బ్యాంక్ సిబ్బంది సత్యనారయణ అర్చకులు రాజయ్య రాంబాబు సరస్వతి



సేవాసమితి కొత్తకొండ సభ్యులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబానికి బియ్యం పంపిణి



**చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు బాదిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు సహకారం అందించారు. కాలనికి చెందిన బాకి నర్సమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బోడ వీరన్న, బాషబోయిన బిక్షపతి, భూక్య మోహన్, నర్సు నాయక్, జినుకల కనుకమల్లు, బానోతు రమేష్‌నాయకపాల్గొన్నారు.

# వచ్చే నెల 2న తాపాల లక్ష్మీనరసింహస్వామి ప్రత్యేక పూజలు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 29:**
మల్లారం గ్రామంలోని తపాల లక్ష్మీనరసింహస్వామి దేవస్ధానంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి ఆలయ అర్చకులు రవిశర్మ తెలిపారు. వచ్చేనెల రెండున వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకం తులసి అర్చన స్వామి వారికి ఉత్తర ద్వారా మహాదర్శన విశేషంగా జరుగును అనతంరం స్వామి వారి తీర్థ ప్రసాద వితరణ జరుగునని భక్తులందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు.

# ప్రభుత్వ విధులు అడ్డుకున్న వ్యక్తి పై కేసు నమోదు

**వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 29:**
వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లి గ్రామానికి చెందిన చెట్కూరి పెద్దాపురం పై కేసు నమోదు చేసినట్లు వేలేరు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. వేలేరు ఎంపీడీవో జవహర్‌రెడ్డి, ఎంపీఓ, పంచాయితీ కార్యదర్శి సిబ్బంది గురువారం గ్రామంలోని రోడ్డు పై ప్రహరీ గోడ నిర్మించిన సమస్యపై విచారణ చేస్తుండగా పెద్దాపురం అనేవ్యక్తి విచారణ చేస్తున్న అధికారుల విధులకు ఆటకం కలిగించినందుకు పంచాయితీ కార్యదర్శి ఉమాకేశ్వర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రెస్ క్లబ్ ఎన్నికలతో ఐజేయు విజయం

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
హోరాహోరిగా సాగిన వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎన్నికలలో టీయూడబ్ల్యూజే ఐజేయు విజయం సాధించింది. ఐజేయు నుండి పోటీ చేసిన అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన బొల్లారపు సదయ్య విజయ కేతనం ఎగురవేశారు.

# మున్సిపల్ కార్మికులకు స్వెటర్స్ అందజేసిన కార్పోరేటర్

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ ద్వారా శీతాకాలంలో అందజేస్తున్నటువంటి స్వెట్టర్‌లను 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి చేతుల మీదుగా డివిజన్‌లోని మున్సిపల్ కార్మికులకు స్వెట్టర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ మాట్లాడు తూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ మున్సిపల్ కార్మికుల సేవలను గుర్తించి వేతనాలు పెంచడం గాని వారి యొక్క యోగ క్షేమాలు పని చేస్తుందని తెలిపారు. సానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్ గోల్కొండ కుమారస్వామి, బల్దియా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# పంట ద్వంంసం చేశాడంటూ పోలీసులకు పిర్యాదు

**చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
మిరప పంట అకారణంగా ద్వంసం చేశారంటూ బాదితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన నూనె సుగుణ తన వ్యవసాయ భూమిలో మిరప పంటను సాగు చేసిందన్నారు. ఇదే గ్రామానికి చెందిన స్వయాన బావ అయినటువంటి నూనె సంజీవ 8గుంట భూమిలో మిరప తోటను ద్వంసం చేశాడన్నారు. ఆరుగాలం సాగు చేసి పండించిన పంట ఏపుగా



పెరిగిన క్రమంలో ఇలా ద్వంసం చేయడంతో తాము తీవ్రంగా నష్టపోయామన్నారు. దెబ్బతిన్న పంటలతో పాటు బాదితురాలు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్యతో మెరుగైన అవకాశాలు



**నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
ప్రభుత్వ విద్యాలయాలయాలు మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల అవకాశాలను అదిస్తున్నాయని ఇంటర్మీడియట్ విద్యా సంస్థల వరంగల్ జిల్లా అధికారి మాధవరావు అన్నారు. గురువారం నర్సంపేట పట్టణం యందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బాదావత్ అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఫేర్వేల్‌డే కళాశాల వార్షికోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య ఎంతో మెరుగైన విద్య భారతదేశంలో ఎన్నో ఉన్నత స్థాయి ఎదుగుతున్న వారు అంత ఈ కళాశాల నుండి చదువుకున్న వారు వారిని ఆరద్శంగా తీసుకొని విద్యార్థులు పై చదువులను చదివి ఉన్నతులుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ. శ్రీనివాసరెడ్డి, ఎన్అశోక్‌రావు, ఎన్. శ్రీకాంత్‌రెడ్డి, ఏ.శేషాచారి, కే.సువర్ణ, వి.మురళి, వి.సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ సొసైటి సీఈవోగా రమేష్



**చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
మండలంలోని అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా పులి రమేష్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు సీఈవోగా కొనసాగుతున్న నార్లాపురం ఎల్లయ్య ఆరోగ్య రిత్య పదవి నుండి తప్పుకున్నాడు. దీంతో జిల్లా కోఆపరేటివ్ అధికారులు రమేష్‌ను నియమిస్తూ ఆదేశాలు జారి చేశారు. ఇప్పటి వరకు రమేష్ ఇదే సొసైటిలో ఫీల్డ్ ఆఫీసర్‌గా కొనసాగుతున్నారు. కాగా జిల్లా అధికారి ఆదేశాల మేరకు సొసైటి చైర్మన్ మురహరి రవి వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య రమేష్‌కు నియమకపు పత్రం అందించారు. అనంతరం రమేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఐలయ్య, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.




## జమాల్‌పురంలో షూటింగ్ బాల్ శిక్షణ

పర్వతగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



జమాల్‌పురం క్రీడా ప్రాంగణంలో షూటింగ్‌బాల్ శిక్షణను వరంగల్ జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమాల్‌పురం క్రీడా ప్రాంగణంలో షూటింగ్‌బాల్ శిక్షణ శిబిరం జరుగుతుందని వరంగల్ జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల రమేషన తెలియజేశారు. ఈ శిక్షణ శిబిరం ప్రారంభానికి ముఖ్య అతిథిగా జమలాపురం సర్పంచ్ రేణుక సాయిలు, టీడబ్ల్యూఆర్‌జేసి ప్రిన్సిపాల్ మాధవిలత, షూటింగ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నాగయ్య, ఉపాధ్యక్షులు వెంకన్న, మల్లేషం, సర్పంచ్ శ్రీనివాస్‌లు శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి.జలీల్, కే.హైమావతి, ఎన్.ప్రేమ్, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## టీఎల్‌ఎమ్ వినియోగంతో బోధన సులభతరం

**-డీఈవో డి.వాసంతి**

పర్వతగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త




కోవిడ్ కారణంగా పాఠశాల విద్యార్థులతో వెనుకబడిన అభ్యాసన సామార్థ్యాలను మెరుగుపరడచానికి ఆగస్టు 15 నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టు(ఎఫ్‌ఎల్‌ఎన్) కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నది దానిని విద్యార్థులకు మరింత చేరువ చేయడం కోసం బోధనభాస్యసన ప్రక్రియలో టీఎల్‌మ్ వినియోగాన్ని విస్తృత పరచడం కోసం పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల స్థాయి టిఎల్‌ఎమ్ మేళాను, డిసెంబర్ 29 గురువారం రోజున స్థానిక పర్వతగిరి ఉన్న పాఠశాలలో నోడల్ అధికారి సిహెచ్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల నుండి సబ్జెక్టుకు ఒకటి చొప్పున దాదాపు 160 రకాల టీఎల్‌ఎమ్ (భోధనభాస్యన సామాగ్రి) ప్రదర్శనకు ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి డీఈవో డి.వాసంతి, ఎ.ఎమ్‌వో సారయ్య, మండల నోడల్ అధికారి జి.లింగారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరెడ్డి, ఎంపిపి శ్రీలత కమల, జడ్పికోఆప్షన్ మెంబర్ ఎండి సర్వర్, గ్రామ సర్పంచ్‌మాలతిలు హాజరయ్యారు.

## పర్వతగిరిలో తొలిమెట్టు కార్యక్రమం ప్రారంభం

పర్వతగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



పర్వతగిరి హైస్కూల్‌లో గురువారం తొలిమెట్టు కార్యక్రమాన్ని స్థానిక ఎంపిపి లునావత్ కమల ప్రారంభించారు. ప్రతి పాఠశాల నుండి సబ్జెకుల వారిగా నాలుగు కృత్య మేళాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి, సర్పంచ్ మాలతి, జడ్పికోఆప్షన్ సర్వర్, ఎంఇవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ గ్రామపంచాయతీగా ఉంటేనే భద్రాచలం ప్రాంతానికి మనుగడ

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ వాసుల రౌండ్‌టేబుల్ సమావేశం**

భద్రాచలం, ప్రభాతవార్త :




జీవో నెంబర్ 45 ద్వారా భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయతీలుగా విభజిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై భద్రాచలంలోని పురప్రముఖులు, మేధావులు, వ్యాపార, వర్తక, ప్రజాసంఘాలు, ఇతర పార్టీల అభిప్రాయం తెలుసుకునేందుకు భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య తన క్యాంపు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు, ఇతర పార్టీల నాయకులు మాట్లాడుతూ .. భద్రాచలం ప్రాంతానికి దేశంలోనే ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఎంతో విశిష్టత కలిగిన పుణ్యక్షేత్రాన్ని మూడు పంచాయతీలుగా విడగొట్టడం చాలా దుర్మార్గమైన ఆలోచన అని అన్నారు. జీవో నెంబర్ 45 ద్వారా తీసుకువచ్చిన ఈ మూడు పంచాయతీల విధానానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజాప్రతినిధిగా పొదెం వీరయ్య చేసే ఏ పోరాటానికైనా కలిసి పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. ప్రజల భద్రాచలం ప్రాంత ప్రజల నిర్ణయం తీసుకోకుండా ఇక్కడి వ్యాపార వర్తక సంఘాల వారిని నట్టేట ముంచే విధంగా జీవో నెంబర్ 45 ద్వారా మూడు పంచాయతీలుగా భద్రాచలం విభజించడానికి నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాని జీవో నెంబర్ 45 ఈ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు భద్రాచలం ప్రాంత ప్రజలను, వ్యాపార, వర్తక, కులసంఘాల వార్లను కలుపుకుని ఒక కార్యాచరణ రూపొందించి పోరాటం చేద్దామని ఈ పోరాట సెగ హైద్రాబాద్‌కు తగిలే విధంగా కార్యాచరణ రూపొందించుకుందామని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, సీ.హెచ్.శ్రీనివాస్, అడిసిమిల్లి జగదీష్, కురిచేటి శ్రీనివాస్, సోమరౌతు శ్రీనివాస్, కృష్ణారెడ్డి, జిందా, సలీమ్, నాగేశ్వరరావు, చెంచు సుబ్బారావు, రంగారెడ్డి, గ్రీన్‌భద్రాద్రి అధ్యక్షుడు కామిశెట్టి కృష్ణార్జునరావు, గౌడ్ సంఘం నాయకుడు శ్రీనివాస్, టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాస్,, కుంచాల రాజారాం, ఎస్కే అజీం, అశోక్, వాసు, ప్రజాసంఘాల నాయకులు, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, మాజీ గ్రంధాలయ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మైథిలిరెడ్డి, బొలిశెట్టి రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి -సీపీఐ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఫెడరల్ వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ మండల నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమితి సభ్యుడు పేరాల శ్రీనివాస్ మాట్లాడుతూ .. బ్రిటిష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థ వలన ప్రభుత్వాలను ఈ రోజు వారి ఇష్టం వచ్చినట్టుగా ఆడించే విదంగా, కేంద్ర ప్రభుత్వం చెప్పిన విధంగా చేస్తూ కీలుబొమ్మలాగా వ్యవస్థ మారిందని మండిపడ్డారు. కావున ఈ వ్యవస్థను రద్దు చేసి ఫెడరల్ వ్యవస్థను కొనసాగించాలని, రాజ్యాంగ నిర్మాత అయిన బాబా సాహెబ్ అంబేద్కర్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయకార్యదర్శిలు పాండవుల భిక్షం, సిద్దార్థ సుబ్బారెడ్డి, బాలకృష్ణ, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా నాయకులు జహీర్, మహిళా సంఘం నాయకురాలు గౌస్యబేగం, మల్సూర్, శివ, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అస్సాం పరుగుపోటీలకు ఆదివాసీ “కుమారి”

**-అస్సాంలో జరిగే క్రాస్ కంట్రీ సీనియర్ విభాగం 10కే.ఎం పోటీలకు ఆదివాసీ బిడ్డ ఎంపిక**

**-పరుగు పోటీలలో ప్రతిభ చాటుతున్న కోయనర్సాపురం విద్యార్థిని**

**-రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎన్నో పథకాలు సాధించిన ఆదివాసీ క్రీడాకారిణి**

**-అస్సాంలో జరిగే క్రాస్ కంట్రీలో ప్రతిభను కనపరచాలని ఆశిద్దాం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని దుమ్ముగూడెం మండలం మారుమూల గ్రామానికి చెందిన ఆదివాసీ విద్యార్ధిని పరుగుపందెం పోటీలలో తన ప్రతిభను చాటుతూ ముందుకు దూసుకుని వెళ్తుంది. అందుకు నిదర్శనమే ఇటీవల మహబూబాబాద్‌లో జరిగిన నేషనల్ సెలక్షన్‌లో క్రాస్ కంట్రీ సీనియర్ విభాగం 10కే.ఎం రన్నింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభను చాటడంతో జనవరి 2023లో అస్సాంలో జరిగే క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపికైంది. వివరాలలోకి వెళితే భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం మండలం కోయనర్సాపురం గ్రామానికి చెందిన పాయం ముద్దరాజు, వీరమ్మల కుమార్తె పాయం కుమారి చిన్ననాటి నుండి ఆటలపై మక్కువతో సాధన చేసి పరుగుపందెంలో రాష్ట్ర స్థాయిలో అనేక మెడల్స్‌ను సాదించింది.



నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన పాయం కుమారి తన ప్రాధమిక విద్యను తన స్వ గ్రామం కోయనర్సాపురంలో అభ్యసించింది. 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కస్తూరిభా బాలికల విద్య కేంద్రంలో చదివి ఇంటర్, డిగ్రీ విద్యను ఖమ్మంలో చదివింది. ప్రస్తుతం ఎం.ఏ పొలిటికల్ సైన్స్ ఖమ్మంలో చదువుతుంది. పరుగు పందెలలో పాఠశాల స్థాయి నుండే తన ప్రతిభను చాటుతుండడంతో పాఠశాలల స్థాయిలో జరిగే జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని అనేక పథకాలను సాధించి అందరి మన్ననలు పొందింది. ఆమె ప్రతిభను చూసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 కే.ఎం పరుగు పందెలలో కోచ్‌ను నియమించింది. ప్రస్తుతం హైద్రాబాద్‌లోని శ్రీనివాస్, శివకుమార్ ఆధ్వర్యంలో 10 కే.ఎం పరుగు పందెంలో ప్రతిభ కనపరిచేందుకు కోచింగ్‌ను తీసుకుంటుంది. ఇదిలా ఉండగా ఫిబ్రవరి 2022వ కర్ణాటకలో జరిగిన ఆలిండియా క్రాస్ కంట్రీ 10కే.ఎంలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనపరిచి సెలక్టర్ల దృష్టికి వెళ్ళింది. ఇటీవల డిశంబర్ 18న మహబూబాబాద్‌లో జరిగిన క్రాస్ కంట్రీ 10 కే.ఎం పరుగుపందెం పోటీలలో ప్రతిభను కనపరచడంతో నేషనల్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యింది.

**-అస్సాంలో జరిగే క్రాస్ కంట్రీ పోటీలకు**

జనవరి 7,2023 నుండి అస్సాం రాష్ట్రం గౌహతిలో జరిగే నేషనల్ క్రాస్ కంట్రీ పోటీలలో సీనియర్స్ విభాగం షింఛాయిన్ షిప్ పోటీలకు ఎంపికైన పాయం కుమారి జనవరి 04వ తేదీన అస్సాంకు బయలుదేరనుంది. జనవరి 8న క్రాస్ కంట్రీ 10 కే.ఎం.పోటీలలో కుమారి పాల్గొననుంది. ఇప్పటికే అనేకమెడల్స్ సాధించిన కుమారి అస్సాంలో జరిగే క్రాస్ కంట్రీ పోటీలలో ఉత్తిమ ప్రతిభను చాటాలని, ఏజెన్సీలో ఉన్న ఆదివాసీలు గర్భించదగ్గ బిడ్డగా విజయాలు సాధించాలని ఆశిద్దాం.

# సీపీఎం బహిరంగ సభకు తరలిన హన్మకొండ ఎర్ర శ్రేణులు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
సిపిఎం బహిరంగ సభకు హన్మకొండ నుండి వేలాదిమంది ప్రజలు డీసీఎంలతో కార్లలో బస్సులలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా న్యూశాయంపేటలో ర్యాలీగా వెళుతున్న వాహనాలను సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో చక్రపాణి మాట్లాడుతూ ఖమ్మంలో లక్షలాది మందితో జరుగు సీపీఎం బహిరంగ సభకు జిల్లా నుండి వేలాది మంది వెళుతున్నారని అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా బహిరంగ సభ జరుగుతున్నాయన్నారు. ఈ బహిరంగ సభకు సిపిఎం పోలియో సభ్యులు కేరళ ముఖ్యమంత్రి పిన్నరాయ్ విజయన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కనీస కూలీ 837 రూపాయలు కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నారని అలాగే ఇల్లు లేని పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మూడు లక్షలు ఇప్పటికే పంపిణి చేవారని ఆయన తెలిపారు. ఆహార పంపిణీ వ్యవస్థలో పేదలకు 16 రకాల వస్తువులను పంపిణి చేస్తున్న పేదల ప్రభుత్వమని ఆయన తెలిపారు. మోడి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల నమ్ముతా అంటే కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఆ పరిశ్రమలను కొనుగోలు చేసి నడుపుతున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వమని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్నవంటి ఇంటి జాగాలకు పట్టాలిచ్చి డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని కనీస కూలీ 837 రూపాయలుగా నిర్ణయించాలని ప్రజా పంపిణి వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని ఉపాధిహామికి నిధులు పెంచాలని తదితర డిమాండ్లపైన ఈ రాష్ట్ర మహాసభలు దజశా నిర్దేశం చేయున్నాయి. ఈ నేపథ్యంలో జరుగుతున్నటువంటి బభిరంగ సభలో ఖమ్మం జిల్లా నుండి వేలాదిగా తరలివెళ్లి పాల్గొననున్నట్లు ఆయ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం చుక్కయ్య, టి.ఉప్పలయ్య, వీరన్న, గొడుగు వెంకట్ మంద సంపత్, ధరావత్ భానునాయక్, మిశ్రిన్, నోముల కిషోర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




## అభాగ్యుల అనారోగ్యానికి సీఎం సహాయనిధి భరోసాగా ఉంటుంది

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**సంగెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
అభాగ్యుల అనారోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాగా ఉంటుందని పర్కాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పర్కాల నియోజకవర్గ ఎమ్మెల్యేచల్లా ధర్మారెడ్డి అన్నారు. పర్కాల నియోజకవర్గంలోని పరకాల నడికూడ, ఆత్మకూర్, దామెర, సంగెం గీసుగొండ మండలాలతో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 15, 16, డివిజన్లకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎంపికైన 47 మంది లబ్ధిదారులకు గురువారం రోజున ఎమ్మెల్యే తననివాసంలో రూ. 14లక్షల13వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల నిరపేదల సంక్షేమం కోసం నూతన సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేస్తుంటే ఇది మింగుడు పడని ప్రతిపక్షాలు ఊకదంపుడు విమర్శలు చేస్తున్నాయని వారు కేసీఆర్ ప్రభుత్వం పై ఎన్ని తప్పుడు విమర్శలు చేసినా ఇక వారి జీవితంలో కూడా విమర్శకుల లాగే మిగిలిపోతారని వారి మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. సీఎంరిలీఫ్ ఫండ్ వేలాది మంది మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో చేయూతనిస్తుందని ఈ సహాయ నిధి ద్వారా వారి ఆరోగ్యాలు కుదుటపడ్డాయని, పార్టీలకతీతంగా పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాలకు గురవుతున్నావారికి ముఖ్యమంత్రి సహాయ నిధి వారికి పూర్తి విశ్వాసం కల్గిస్తుందని, అభాగ్యుల సేవయే లక్ష్యంగా కేసీఆర్ ముందు చూపుతో ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందకట్ల నరహరీ ఆయా మండలాల ఎంపీటీసీలు సర్పంచ్‌లు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బొగ్గురవాణాలో రికార్డు సృష్టించిన మణుగూరు ఏరియా

**- సమిష్టికృషితోనే రికార్డు సాధన సాధ్యం**

**- మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బొగ్గు రవాణాలో రికార్డు సృష్టించిందని ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రతిసంవత్సరం నిర్దేశిత వార్షికలక్ష్యం సాధించడంలో ఏరియాకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మణుగూరు ఏరియా 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ నెల 28న 63,534 టన్నుల బొగ్గు రవాణా చేసి గతంలో రికార్డు అయిన 60,082టన్నుల బొగ్గు రవాణాను అధిగమించి సింగరేణిలో చరిత్ర సృష్టించిందన్నారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ మార్గదర్శకంతో సంస్థ డైరెక్టర్ల సూచనలతో ఈ సరికొత్త రికార్డు సాధించడం సాధ్యమైందన్నారు. సమిష్టికృషితోనే రికార్డు సాధించడం జరిగిందన్నారు. ఇదేస్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో మరిన్నిరికార్డులు అధిగమించి నిర్దేశిత ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను నాణ్యతా ప్రమాణాలతో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఆయన అన్నారు. ఏరియాలోని ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులను, యూనియన్ ప్రతినిధులను, డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలిపారు.



## రబీకి జనవరి 1నుండి తుమ్మల చెరువు సాగునీరు విడుదల



**అశ్వాపురం, డిసెంబర్29, ప్రభాతవార్త.**
మండలంలోని అతిపెద్ద సాగునీటి వనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు ఆయకట్టు కింద రబీసాగుకు జనవరి ఒకటవ తారీఖు నుండి సాగునీరు విడుదల చేయనున్నట్లు మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఆయకట్టు కమిటిసభ్యులు తెలిపారు. గురువారం వారు తుమ్మలచెరువును సందర్శించారు. అలుగుతూము నుండి వృధాగా పోతున్న నీటిని చదలవాడ కాలువకు మళ్ళించి, ఊరవాయ కాలువ మరియు అలుగునీళ్ళు పోయు షట్టర్‌లను పూర్తిగా మూసి వేసేందుకు ఇరిగేషన్ అధికారులకు సూచించనున్నట్లు తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా బేరికట్టు మరియు కాలువల షట్టర్‌లను బిగించేందుకు అధికారులను కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆవుల రవి, కనకమేడల కోటేశ్వరరావు, గట్టుమల్లు పాల్గొన్నారు.

## గోవిందరాజుల స్వామిని దర్శించుకున్న సీఐ బాబులాల్



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
చరిత్రకు నిలయమైన శ్రీ గోవిందాద్రి కొండపైన స్వయంభువుగా వెలసిన శ్రీ గోవిందరాజుల స్వామిని గురువారం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. బాబులాల్ దంపతులు దర్శించుకన్నారు. మొదట సీఐ దంపతులకు ఆలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి స్వాగతం పలికి శ్రీ గోవిందరాజుల స్వామి పరమ పవిత్రమైన సన్నిదానమందు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ధనుర్మాసోత్స వాల సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం పుణ్యప్రదమని అలాగే స్వామి వారి నిత్యపూజకు సంబంధించిన సామాగ్రిని అందించి స్వామివారి కృపకు పాత్రుడనవుతానని తెలిపారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, అర్చకులు, వరయోగుల లక్ష్మణ్ స్వామి జగన్నాథం కిరణ్ సాయి, యోగుల క్రాంతి కుమార్, వరయోగుల మాధవస్వామి బాబులాల్ దంపతులను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించడంతో పాటు స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు, రాపాక ఉపేందర్ స్వామి వారి చిత్రపటమును బహూకరించారు.

## పాఠశాలలో షెడ్డు నిర్మాణానికి భూమి పూజ



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగరం 24వ డివిజన్ మట్టేవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యందు మన బస్తీ మన బడి స్కీం ద్వారా వంట చేయడానికి షెడ్ నిర్మాణానికి మంజూరైన (3.84లక్షలు) నిర్మాణ పనులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ. సులోచన అధ్యక్షతన కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 24వ డివిజన్ కార్పోరేటర్ రామ తేజస్విని శిరీష్, ఎంఈఓ విజయ్ కుమార్, వరంగల్ డీఎస్ఓ శ్రీనివాస్, ఏబీ అనిల్ కుమార్, హైస్కూల్, ప్రధానోపాధ్యాయులు పూసారాం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించాలి

**దుగ్గొండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

చదువుల్లో వెనుకబడిన విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించాలని ఎంపిపి కాట్ల కోమల భద్ర య్యా ఎంపిడివో కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో తొలిమెట్టు ఎఫ్ ఎల్ఎన్ మేలా కార్యక్రమం గురువారం నిర్వహి ంచారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఎగ్జి బిట్‌లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుల్లో వెనుకబడిన విద్యా ర్థులను ఆట పాటల ద్వారా భోదిస్తే మంచి పలి తాలు వస్తాయన్నారు. తరగతి గదుల్లో ఉపా ధ్యాయులు మెలుకువలు పాటించి సులభ తరంలో భోదిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయులు భోదనాభ్యాసన సామార్థ్యాలతో ప్రదర్శన చేయడం జరిగిం దన్నారు. విద్యార్థుల స్థాయికి వెళ్లి ఉపాధ్యాయులు బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రాథ మిక ప్రాథమికోన్నత పాఠశాల నుండి 145 రకాల పిల్ఎం, టీఎల ఎం భోధనాభ్యాసన సామాగ్రిని ప్రదర్శించారు. అనంతరం ఉపాధ్యా యులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మోర్తాల రాజు, మండల విద్యా శాఖాధికారి చదువుల సత్య నారా యణ, మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ప్రధానో పాధ్యా యులు ప్రవీణ్‌కుమార్, దుర్గా ప్రసాద్, పాఠశాల చైర్మన్ రవి, ఉపాధ్యాయులు రాము, రాజేందర్, సతీష్, నాగరాజు, రాజి రెడ్డి, సుభాష్, వీరస్వామి, అనురూప, పద్మశ్రీ, చంద్రమౌళి, శ్రీధర్, శ్రీనివాస్, నర్సింహులు, పాల్గొన్నారు.



# ఏఐఎఫ్ఎస్‌టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేషం

**నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తేలవాలని న్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేషం అన్నారు. నర్సంపేట మండ లంలోని దాసరిపల్లి గ్రామంలోని లక్ష్మిసాయిరాజు రైస్‌మిల్ హమాలీ కార్మికులు ఏఐఎఫ్‌టియు న్యూ సంఘంలో చేరిన సందర్భంగా ముఠా మేస్త్రీ సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమా వేశంలో కార్మికులను ఉద్దేశించి ఏ. ఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కోట్లాది మంది కార్మికులు పనిచేయడం జరుచున్నది అసంఘ టిత రంగంలో పనిచేయుచున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కానీ, పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కానీ, యజమా న్యాల ద్వారా కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా శ్రమదోపిడికి గురి కాబడుతున్నారు. ఈ అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి



కనీస వేతనాలను అమలు చేయాల్సిన పాలకు లు, యజమాన్యాలకు పెట్టుబడిదారి వర్గాలకు దాసోహం అంటూ అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరి స్తూ కార్మికుల శ్రమను మరింత దోచుకొనుటకు పాలకులు అవకాశం కల్పిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఒక దిక్కు కరోణ వైరస్ మూలంగా కోట్లాది మంది కార్మికులు తమ ఉపాధిని కోల్పోయి చేస్తామన్న పనులు లేక ఆకలితో అలమటిస్తూ ఉన్నప్పటికి ఆ కార్మికులకు పాలకులు ఆదుకోకుండా రోడ్లపై వదిలేసి మరింత దుర్భరమైన పరిస్థితులను కల్పించారు. తప్ప కార్మికుల యొక్క ప్రయోజనాలను కాపాడటానికి ముందుకు మాత్రం రాలేదన్నారు. అదే పెట్టు బడిదారి వర్గాలకు మాత్రం నష్టాలలో కురుకు పోయారని అప్పులను రద్దు చేసి పెట్టుబడిదారి వర్గాలకు యాజమన్యాలకి అండగా ఉన్నాయి. తప్ప కార్మిక వర్గ ప్రయోజనాల్ని కాపాడుటకు ముందుకు రావడం లేదన్నారు. కావున కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధనాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కనీస వేతనాలు అమలు చేసే వరకు ఐక్యంగా పోరాడాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం చేరిన హమాలీ కార్మి కులు, నాయకులు, వేణు, రమేషన, ప్రశాంత్, మల్లేష్, మల్లయ్య, సాంబయ్య, రవీందర్, సదయ్య, తదితరులు ఉన్నారు.

# ఛలో ఖమ్మంకు భారీగా తరలివెళ్లిన సిపిఎం కార్యకర్తలు



**నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపల్లి బాబు ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రైతు మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకి నర్సంపేట పట్టణం నుండి అదేవిధంగా నియోజకవర్గంలోని ఉన్న అన్ని మండలాల నుండి 9 బస్సులు, 20 టవేరాలు, 15 కార్లు, 8జీపు, 5 కార్లలో 1000 మందికి పైగా కార్యకర్తలు తరళివెల్లారు. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు ఖమ్మంకు బయలుదేరుతున్న సందర్భంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ నెల 29, 30, 31వ తేదిలలో ఖమ్మం నగరంలోని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జరుగుతు న్నాయని, ఈ రోజు బహరింగ సభకు లక్షలాది మంది ప్రజలు తరళివస్తున్నారని ఈ బహిరంగ సభకి ముఖ్య అతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హన్మకొండ శ్రీధర్, అనంతగిరి రవి, గుజ్జుల ఉమ, సిపిఎం నాయకులు, కత్తి కట్ట య్య, మలహాల్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, కమతం వెంకటేశ్వర్లు, బుర్రి అంజనేయులు, అక్కపెల్లి సుధాకర్, బోళ్ల కొమురయ్య, గడ్డమీది బాల కృష్ణ, కందికొండ రాజు, హన్మకొండ సంజీవ, ఫరిదా, విజయ, స్వప్న, నాగమణి, ఇంద్ర, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

# నిధుల మళ్లింపు అధికార ఉల్లంఘనే

**నల్లబెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అందించిన గ్రామ పంచాయతీల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మళ్లించడం అధికారుల ఉల్లంఘనే అని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల ఖాతాల నుండి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం జమ చేసిన 580 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు మళ్లింపు చేసుకోవడం అధికార ఉల్లంఘనే అని ఆయన దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో కంచే చేనుమేసిన చందంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ సర్కారు ఉద్యమ స్ఫూర్తిని విడనాడిందని కేంద్రంలో కొట్లాడి రావాల్సిన నిధులను సమకూర్చుకోవాల్సింది పోయి కేంద్ర ప్రభుత్వం నేరుగా పంపించిన పంచాయతీ నిధుల జమ నుండి మొత్తాన్ని వేరే వైపు మళ్లించడం సరైన పద్దతి కాదని వెంటనే మళ్లింపు చేసిన నిధులను



గ్రామపంచాయతీ కజానాలోకి రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని లేని పక్షంలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుసుంబ బాబురావు, దామ సాంబయ్య, మిట్టపల్లి అజయ్‌బాబు, పిల్ల రాజు, మార్త నాగరాజు, రవీందర్, వీరన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దొంతి

**నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



సీనియర్ కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. మండలంలోని ముగ్ధుం పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకటి ఓదయ్యగౌడ్ తండ్రి చీకటి మల్లయ్యగౌడ్ నిన్న సాయంకాలం మరణిం చగా గురువారం చీకటి మల్లయ్యగౌడ్ ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి ప్రగాడ సానుభూతి వ్యక్తిం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీకటి ఓదయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బాల రమణారెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని అలాంటి విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్లఈడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆరో తరగతి నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సోలర్ లైట్ పంపిణి కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వప్న సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల కళ్లలో సరస్వతుల వెలుగులు నింపడమే ముఖ్య ఉద్దేశంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తన సొంత ఖర్చులతోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సోలర్ దీపాలను అందజేశారని ఆమె గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదువుకున్న పాఠశాలకు, ఉన్న ఊరికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగ పర్చుకొని అనుభవం, అర్హత, అంఖితభావం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్యాసించడం గొప్ప విషయమని ఆమె గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులకు సోలర్ లైట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, పాఠశాల సేవా శాశ్వత దాత శ్రీనివాస్‌గుప్తా, ఉపాధ్యాయ సిబ్బంది, పాల్గొన్నారు.

## నేడు తొలిమెట్టు కార్యక్రమంపై మండల మేళ

**చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

తొలిమెట్టు విద్యా కార్యక్రమంపై నేడు మండల మేలా కార్యక్రమం చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు కార్యక్రమం నోడల్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ తెలిపారు. ఇందుకు జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారన్నారు. దీంతో పాటే మండలంలోని ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు పాల్గొంటున్నందున ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# రెడ్డి కార్పోరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

### రెడ్డి కులస్థులు ఐక్యతతో ఉండాలి
### 50 ఏళ్ల రెడ్డి వృద్ధులకు పెన్షన్ ఇవ్వాలి
### రెడ్డి జాక్ జిల్లా అధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి

*ములుగు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు రెడ్డి కులస్థులకు రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాక్ ములుగు జిల్లా అధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యకు రెడ్డి సంఘం నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ల ఆత్మ గౌరవం కోసం, ఆత్మ గౌరవ జీవనం కోసం, రాజ్యాంగ పరమైన హక్కుల సాధన కోసం రెడ్డి పెద్దలు, యువకులు ఏకంకావాలని ఆయన పిలుపునిచ్చారు. రూ. 5 వేల కోట్లతో రెడ్డి కార్పోరేషన్ ఏరా ్పటు చేయాలని, వ్యవసాయానికి ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేయాలని, 20 లక్షల విదేశీ విద్య అనే పథకానికి అర్హులైన పేద రెడ్లకు అమలు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన వృద్ధులకు రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల మాదిరిగా పేద రెడ్డి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ఇవ్వాలని, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు గురుకుల స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బ మధుసూదన్ రెడ్డి, మేడికొండ వెంకట్ రెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టి రెడ్డి రామ్ రెడ్డి, పాషం మాధవ రెడ్డి, గంట రవీందర్ రెడ్డి, వేలూరి నారాయణ రెడ్డి, యాస పూలమ్మ, సామ కవిత, మిర్యాల యాదగిరి రెడ్డి, గున్నాల తిరుమల్ రెడ్డి, కంది జీవన్ రెడ్డి, బక్కి రెడ్డి, చల్లా హంస రెడ్డి, చింతల లింగారెడ్డి, రావుల సంపత్ రెడ్డి, చదువు రాంరెడ్డి, పింగిలి జయపాల్ రెడ్డి, యానల ఉపేంద్ర, నిమ్మల సుహాసిని, సుజాత, సరోజన, సమ్మక్క, బేతి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సబ్బాండ వర్గాల సంక్షేమమే కేసిఆర్ లక్ష్యం

### షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ పేదలకు వరం
### ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్
### జిల్లా గ్రంథాలయ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

*వెంకటాపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

సబ్బండ వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసిర్ లక్ష్యమని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర అన్నారు. వెంకటాపూర్ మండల కేం ద్రంలో గురువారం కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులు 70 మందికి చెక్కులు అందజేశారు. ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడీ ్ప చైర్మన్ మాట్లాడుతూ పుట్టిన పసిపాప నుండి కాటికి కాలు చాచే ముసలమ్మ వరకు కేసిఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. పేదింటి బిడ్డకు ఆడ పెళ్లి కుటుంబానికి భారం కాకూడదని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఇంటికి కట్నంగా లక్ష నూట పదహార్లు ఇస్తూ ఆర్థికంగా బాసటగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. గ్రంథాలయం సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కేసిఆర్ కోసం ప్రజలు అండగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోలి రజిత శ్రీనివాస్, శ్రీరంజని ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ పోశాల వీరమల్లు, మధూకర్, అశోక్, లక్ష్మీ దశరథం, మేడారం బోర్డు డైరెక్టర్ తండ రమేష్, కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, సీనియర్ నాయకులు మల్క రమేష్, బాషాబోయిన పోశాలు, కూరేళ్ల రామాచారి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్, ఉమ్మడి సాంబయ్య, అంతటి రాము, మండల, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కోడి గుడ్డు వడ్డించడం సాధ్యం కాదు

### నిరసన సందర్భంగా భోజన పథకం
### రాష్ట్ర ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్

*ములుగు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని బాలుర, బాలికల మరియు బండారుపల్లి పాఠశాలలో, మెడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన కార్మికులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన మధ్యాహ్న భోజనం పథకం యూనియన్ ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ పెంచిన జీతాలు రూ. 3 వేలు చెల్లించాలని, కోడి గుడ్డు ధర విపరీతంగా పెరిగినందున వడ్డించడం సాధ్యం కాదని, కోడి గుడ్లు, గ్యాస్‌లను ప్రభుత్వమే సరఫరా చేయాలని తెలిపారు. తరగతితో సంబంధం లేకుండా మెస్ చార్జీలు సైతం తరగతితో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి రూ. 25 లు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 18న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార ్యక్రమంలో గున్నాల రాజ కుమారి, ఆసరి లక్ష్మీ, కమలక్క, లక్ష్మీ, స్వరూప, నీలమ్మ, లక్ష్మీ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో ఎంపిడివోకు వినతి

### గ్రామ పంచాయతీల నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి
### సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఈసం రామ్మూర్తి

*ఏటూర్‌నాగారం,డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీలకు రావాల్సి న నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విడుదల చేయాలంటూ ఏటూర్‌నాగారం మండల సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఈసం రామ్మూర్తి మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు గురువారం ఎంపీడివో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈసం రామ్మూర్తి మాట్లాడుతూ 15 ఆర్థిక సంఘం నిధులు సర్పంచ్, ఉప సర్పంచ్ నోట్ ఫైల్ ఆధారంగా చెక్కు విడుదల చేయాలని, రిజెక్టు చేసిన చెక్కులు ఎస్ఎఫ్‌సీ జనరల్ ఫండ్ నిధులను తిరిగి గ్రామ పంచాయతీల అకౌంట్‌లలో జమ చేయాలని డిజిటల్ కీ ని గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శులకు బాధ్యత అప్పగించాలని డిమాండ్ చేశార. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఈనెల వరకు గ్రామ పంచాయతీలకు రావాల్సి న నిధులను వెంటనే జమ చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ చెక్కులు ఎస్‌టీవోలో ఫ్రీజింగ్ లేకుండా చెక్కులు ఇచ్చిన వెంటనే ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ,చిన్నబోయినపల్లి సర్పంచ్ చేల లక్ష్మీ వినయ్, రామ్‌నగర్ సర్పంచ్ రమాదేవి, షాపల్లి సర్పంచ్ వెంకట లక్ష్మీ లతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## తహసీల్దార్, ఎస్సైని సన్మానించిన ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్

### డి.సి.సి.బి డైరెక్టర్, మాడ్గుల రమేష్

*వెంకటాపూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయం సందర్శన సందర్భంగా వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనను విజయవంతంగా



నిర్వహించినందుకు ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, డిసిసిబి మాడ్గుల రమేష్ మండల తహసీల్దార్ మంజులకు, ఎస్సై ఎస్.కె తాజోద్దీన్ లకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, ఎంపీటీసీ పోశాల అనిత వీరమల్లు గౌడ్, అశోక్, మధూకర్, రెవెన్యు ఇన్స్‌పెక్టర్ రాజ కుమారి, రెవెన్యు అధికారులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజలతో మమేకమై పనిచేయాలి

### -ఏసీపీ శ్రీనివాసరావు

*పాలకుర్తి, డిసెంబరు29 ప్రభాతవార్త :*

పోలీసులు ఎప్పుడూ ప్రజలతో మమేకమై పనిచేయాలని వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు సూచించారు. గురువారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై స్పందించాలని ఆయన అన్నారు. ప్రతీ ఫిర్యాదుపై బాధితులకు వెంటనే న్యాయం చేయాల్సి న అవసరం ఉందని అన్నారు. సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆయన సూచించారు. ఈ ప్రాంతంలో జరిగిన వందశాతం కేసులను పూర్తిగా పరిష్కరించామని ఆయన చెప్పారు. చోరీకేసులో వందశాతం రికవరీ చేశామని, పెండింగ్ కేసులు లేకుండా కృషిచేసిన సీఐ విశ్వేశ్వర్, ఎస్ఐ శ్రీకాంత్‌లను అభినందించారు.

## సోమన్న ఆలయంలో కొబ్బరిచిప్పలకు బహిరంగవేలం

*పాలకుర్తి, డిసెంబరు29 ప్రభాతవార్త :*

పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జనవరి 4న ఉదయం 11గంటలకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు దేవస్థానంలో నిల్వ ఉన్న కుడుకలకు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో నందూరి రజనీకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# అంబేద్కర్ వర్సిటీలో త్వరలో బీఈడీ కోర్సు..!



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :** డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో 2022-23 వార్షిక సంవత్స రంలో బీఈడీ కోర్సు ను ప్రవేశపెట్టనున్నట్లు సార్వత్రిక విశ్వవిద్యాలయం అభ్యాసనగా సహ యక సేవా విభాగం సంచాలకులు డాక్టర్ ఎల్. విజయకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని రీజినల్ డైరెక్టర్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) నుంచి అనుమతి మంజూరు అయ్యిందని అయితే గతంలో బీఈడీ కోర్సు నిర్వహించేదని పరిపాలన కారణాల వల్లమధ్యలో నిలిపివే శామని, తిరిగి ఈ వార్షిక సంవత్సరం నుంచి ప్రారంభిస్తామని విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య బానోతు లాల్ తెలిపారు. బీఈడీలో అడ్మిషన్ పొందేందుకు డిగ్రీలో 50శాతం మార్కులు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీవర్గాల అభ్యర్థులకు 40శాతం మార్కులు ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా డీఎడ్ పండిట్ ట్రైనింగ్ వంటి ఎన్‌సీటీఈ గుర్తింపు పొందిన డిప్లమో కోర్సు పూర్తిచేసిన వారికి ప్రవేశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సాధారణ బీఈడీ కోర్సు చేసే అభ్యర్థులు మాత్రం డిగ్రీలో 50శాతం మార్కులు కలిగి ఉండాలని, రిజర్వేషన్ కలిగిన అభ్యర్థులు 45శాతం మార్కులు ఉండాలని, ఈ రెండు బీఈడీ కోర్సులలో అడ్మిషన్‌కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, మెరిట్ ఆధారంగా అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబం ధనల ప్రకారం స్థానిక అభ్యర్థులు రిజర్వేషన్ల విధానాన్ని అనుసరిస్తామని తెలిపారు.

**- నాలుగు డిప్లమో కోర్సులు ప్రారంభం..:**

డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఈ వార్షిక సంవత్సరం నుంచి నాలుగు పీజీ డిప్లమో కోర్సులను ప్రారంభి స్తున్నట్లు అభ్యాసక సహాయక సేవా విభాగం సంచాలకులు డాక్టర్ కృష్ణారెడ్డితెలిపారు. ఇందులో పీజీ డిప్లమో ఇన్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లమో ఇన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లమో ఇన్ ఆపరేషనల్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లమో ఇన్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ కోర్సులు కొత్తగా ప్రారంభించ నున్న ట్లు ఆయన తెలిపారు. సమావే శంలో అదనపు పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ వై. వెంకటేశ్వర్లు, పుస్తకాల ముద్రణ విభాగం డైరెక్టర్‌సమ్మయ్య, వరంగల్ ప్రాంతీయ రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజు పాల్గొన్నారు.

# సమాజ మార్పుకై సోషల్ మీడియాను ఉపయోగించాలి

**- తక్కలపల్లి శ్రీనివాసరావు**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** పెట్టుబడిదారి వ్యవస్థ సృష్టించిన సమాచార మధ్యమాలతో సామాజానికి మంచితో పాటు చెడుకులోనయ్యే టెక్నాలజీ యువతపై తీవ్ర ప్రభావం పెడుతుందని, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి చెందిన టెక్నాలజీని సమాజ మార్పుకు ఉపయోగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు అన్నారు. హనుమకొండ జిల్లా స్థాయి సోసల్ మీడియా సమావేశము బాషబోయిన సంతోష్ అధ్యఓతన బాలసంద్రం సిపిఐ జిల్లా కార్యాలయం నందు సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో సోషల్ మీడియా తీవ్రమైన ప్రభావాన్ని చూపెడుతుందని అన్నారు. సోషల్ మీడియా ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా నేటి యువత రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోవడానికి సోషల్ మీడియాను ఉపయోగించుకొని ఆ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకుపోయే విధంగా ఉపయోగించుకోవాలని కోరారు. కొంత మంది సోసల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తూ సమాజాన్ని యువతను పక్కదాని పట్టించే విధంగా పోస్టులు పెట్టే వారి పట్ల జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. కొన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియా వేదికగా సమాజాన్ని పక్కదాని పట్టించే విధంగా పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహిస్తున్న వారి పట్ల సోషల్ మీడియా టీంవారు ప్రజా వ్యతిరేక ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఆయన సూచించారు. ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే




విధంగా విస్తృతంగా ప్రచారాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సోషల్ మీడియా సబ్ కమిటీ సభ్యులు మారుపాక అనిల్‌కుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బాషబోయిన సంతోష్, ప్రసన్నకుమార్, మంచాల రమ, దుప్పటి సాంబయ్య, జక్కు రాజు, దప్పు రవి తదితరులు పాల్గొన్నారు.

# మహసభకు బయలుదేరిన, సిపిఎం కార్యకర్తలు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 29:** మండల కేంద్రం నుండి సిపిఎం కార్యకర్తలు వెళుతున్నందున వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు జెండా ఊపి ప్రారంభం చేసినారు ఈ సందర్భంగా గుమ్మడి రాములు మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే మూడవ మహసభలకు నలుమూలల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన



పులుపునించారు. ఈ కార్యక్రమంలో అంబాల స్వరూప, లోకిని స్వరూప, సిఐటియూమండల నాయకులు రమేష్, కమిటి సభ్యులు, దుంపేటి అరుణ, అంబాల మమత, గొల్ల రాధ, మేకల కోమల, మాటూరి ప్రభులత, ముద్ర కోళ్ల, యాదగిర, వీణవంక రమేష్ చారి, ముద్ర కోళ్ల వెంక టేష్, వెలు స్వామి, షణ్ముఖ, అన్న రాజ్ కుమార్, గుడిసెవాసులు మొదలగువారు ఖమ్మంలో జరిగే మహసభకు దాదాపు 11వందలుమంది కార్యక్రర్తలు మండలం నుండితరలి వెళ్లినట్టు వారు తెలిపారు.

# విద్యార్థి జేఏసీపై విమర్శలు చేస్తున్న ధర్మారెడ్డి ముందు ఉద్యమచరిత్ర తెలుసుకో

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :** విద్యార్థి జేఏసీపై విమర్శలు చేస్తున్న ధర్మారెడ్డి ముందు ఉద్యమచరిత్ర తెలుసుకోవాలని పీడీఎస యు రాష్ట్ర ప్రధాన కారనయదర్శి ఇడంపాక విజయ్‌కన్నా, కేయూ జాక్‌చైర్మన్ తిరుపతి యాదవ్ ఒక ప్రకటనలోఎద్దేవా చేశారు. ఈసంద ర్భంగా వారుమాట్లాడుతూ మేముఉద్యమ కారులమో ఉద్యమ ద్రోహులమో నీ నియోజక వర్గంలో నిఖార్సయిన ఉద్యమకారులకు తెలుసు నని, ఉమ్మడి వరంగల్‌జిల్లాలో ఎక్కడా లేని విధంగా పరకాల క్యాంపు కార్యాలయంలో ఎవరు పడితే వారు ప్రెస్‌మీట్ పెట్టడం పార్టీ ఆఫీసా లేక క్యాంపు ఆఫీసా ఎవరు దందాలు దౌర్జన్యాలు చేస్తున్నారో ప్రజలకు తెలుసునన్నారు. ధర్మారెడ్డి హుకుం జారీచేసి ప్రెస్‌మీట్లు పెట్టిస్తే ఎంతమంది నిఖార్సయిన ఉద్యమకారులు వచ్చారో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. మీ పార్టీలో విద్యార్థి నాయకుడు అయిన మాచర్ల శరత్‌చంద్ర మీద అక్రమ కేసు పెట్టడమే కాకుండా నీకు ఊడిగం చేసే అమాయక యువకులతో కేయూ జాక్‌నేతల పైన స్క్రిప్ట్ రాసి చదివిస్తున్నావ్ బిర్యానీ పొట్లాలకు చందాలకోసం పనిచేస్తున్నా రన్న మాటలు నిరూపణ చేయండి అదే అమరధామంలో ముక్కు నేలకు రాస్తాం లేదంటే నువ్వు నీకు ఊడిగం చేస్తు మాట్లాడిన వాళ్ల ముక్కు నేలకు రాస్తారో తేల్చుకోండి అని ఎద్దేవా చేశారు. మీ అధినేత కేసీఆర్ జిల్లాలో మొదటి నుంచి టీఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్న నాయకులను ధర్మారెడ్డి అడిగి తెలుసుకోవాలని, ఇప్పటికైనా నిఖార్సయిన ఉద్యమకారులను అణచివేసే ధోరణి మానుకోవాలని వారు ఈసందర్భంగా హెచ్చరించారు.




## ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసాయని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం కేయూ మొదటి గేట్ వద్ద ఎస్ఎఫ్ఐ కేయూ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1970లో కేరళలోని తిరువనంతపురంలో ఆవిర్భవించిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) విద్యార్థుల సమస్యలపై విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలను నిర్వహిస్తు భారతదేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడిందని అన్నారు. అలాగే కేంద్ర విశ్వవిద్యాలయంలోని విద్యార్థి సంఘాల ఎన్నికల్లో విజయపథకాన్ని ఎస్ఎఫ్ఐ ఎగురవేసిం దన్నారు. కానీ ఈరోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యారంగానికి కనీసం నిధులు కేటా యించకుండా కార్పోరేట్ శక్తులకు దేశాన్ని ముట్టచెపుతున్నారని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేయూ అధ్యక్ష, కార్యదర్శులు హతిరాం, వేణు, ఉపాధ్యక్షుడు స్టాలిన్, కమిటీ సభ్యులు సూర్య, నవీన్, ఈశ్వర్, రుప్‌సింగ్, వర్మ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జేఏసీ నేతల పైన విమర్శలు చేపిస్తున్న ధర్మారెడ్డి

### ముందు ఉద్యమ చరిత్ర తెలుసుకో



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నేతలపైన విమర్శ చేపిస్తున్న ధర్మారెడ్డి ముందు ఉద్యమ చరిత్ర తెలుసుకో అని పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈడంపాక విజయ్‌కన్నా కేయూజాక్ చైర్మన్ చైర్మన్ తిరుపతియాదవ్‌లు మాట్లాడుతూ ఉద్యమద్రోహులమోని నియోజకవర్గంలో నిఖార్సయిన ఉద్యమకారులకు తెలుసు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ లేలని విధంగా పరకాల క్యాంప్ ఆఫీసులో ఎవరు పడితే వాళ్ల ప్రెస్‌మీట్లు పెట్టడం పార్టీ ఆఫీసా లేక క్యాంపు ఆఫీసా ఎవరు దందాలు దౌర్జన్యాలు చేస్తున్నారో ప్రజలకు తెలుసు అన్నారు. నువ్వు హుకుం జారీ చేసి ప్రెస్ మీట్లు పెట్టేస్తే ఎంత మంది నిఖార్సయిన ఉద్యమకారులు వచ్చారో ఆత్మ విమర్శ చేసుకోవలన్నారు. మీ పార్టీలో విద్యార్థి నాయుడు అయిన మాచర్ల శరత్‌చంద్ర మీద అక్రమ కేసు పెట్టడమే కాకుండా నీకు ఊడిగం చేసే అమాయక యువకులతో కే.యూ జాక్ నేతలపైన స్క్రీప్ట్ రాసి చదివిస్తున్నావ్ బిర్యానీ పోట్టలాకు చందాలు కోసం పని చేస్తున్నారు అన్న మాటలు నిరూపణ చేయండి అదే అమరధామంలో మక్కు నేలకు రాస్తాం లేదంటే నువు నీకు ఊడిగం చేస్తూ మాట్లాడిన వాల్లు ముక్కు నెలకు రాస్తారో తెల్సుకోండి అని హెద్దేవా చేశారు. మీ అధినేత కేసిఆర్ జిల్లాలో మొదటి నుండి టిఆర్ఎస్ పార్టీ పని చేస్తున్న నాయకులను అడిగి తెలుసుకో ధర్మారెడ్డి ఇప్పటికైనా నిఖార్సయిన ఉద్యమకారులను అణిచివేసే ధోరణి మానుకోవాలని మెచ్చరించారు.




# ఎస్సీ వర్గీకరణ జరిగితే అన్ని కులాలకు న్యాయం

**●నమ్మించి ద్రోహం చేసిన బిజెపి దలితులకు శత్రువు ●జనవరి 6న ఎమార్పీఎస్ ఛలో బెంగుళూరు ●ఎమార్పీఎస్ అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ ..నమ్మించి ద్రోహం చేసిన బిజెపి దలితులకు శత్రువు ●జనవరి 6న ఎమార్పీఎస్ ఛలో బెంగుళూరు ●ఎమార్పీఎస్ అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ**



**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 29:** విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగ జాతికి న్యాయం జరగాలంటే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలని ఎమార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఎర్రగట్టు దేవస్థానం కళ్యాణ మండ పంలో ఎమార్పీఎస్ హసన్‌పర్తి మండల సదస్సు ఎమార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యా క్షులు జన్ను దినేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహ ంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులు పాల్గొన్నా గోవిందు నరేష్ మాదిగ మట్లాడుతూ ఎమార్పీఎస్ ఉద్యమం వచ్చిన తరువాతనే మాదిగలు తలెత్తుకొని గర్వంగా జీవించే స్థితిని పొందారని అన్నారు. కులం పేరు చేప్పుకోలేక మానసికంగా నలిగిపోయిన సమాజానికి ఆత్య గౌరవ చైతన్యం ఇచ్చి మేయు మాదిగలం అని చెపుకునే ధైర్యం ఇచ్చిందని అన్నారు. ఆత్యగౌరవ హక్కుల కోసం ఎమార్పీఎస్ నడుపుతున్న పోరా టంలో ప్రతి మాదిగ బిడ్డ భాగస్వాములు కావా లని పిలుపునించ్చారు. మేము అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేసి మాదిగ లకు న్యాయం చేస్తామని చెప్పిన బిజెపి నమ్మక దోహనికి పాల్పడిందని అన్నారు. కనుక మాదిగ లకు బిజెపి పార్టీనే ఏకైక శత్రువుగా మిగిలిపో తుందని అన్నారు. బిజెపి కి నిజాయితీ ఉంటే పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం బిజెపి ప్రభుత్వం మెడల్ వంచడానికి మాదిగ జాతీ మరో పోరాటానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జనవరి 6న బెంగుళూరులో జరుగబోయే ఎమార్పీఎస్ జాతీయ సభకు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, ఎమార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పల్లి అనిల్ మాదిగ, యం.స్.పి మండల ఇన్చార్జి రాజారపు బిక్షపతి మాదిగ, బొక్క సాంబరాజు మాదిగ, రాజారపుక్షరామ్ మాదిగ, గిన్నారపు వినయ్ మాదిగ, వస్కుల ప్రణయ్ మాదిగ, మట్టెడ సంతోష్ మాదిగ, ఆరేపల్లి నాగరాజు మాదిగ, మేకల మణికంం మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# కాషాయం జెండాను అగౌరవ పాలు చేయడం పద్ధతి కాదు

**●కాషాయం జెండాను తొలగించడం హేయమైన చర్య ●అధికార పార్టీ చిల్లర రాజకీయలు మానుకోవాలి ●వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు**



**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 29:** గ్రేటర్ వరంగల్ నగరంలో రోడ్డుకు ఇరువైపులా రైతు మహా సభకోసం ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ జెండాలను తొలగించడం హేయమైన చర్యలో బాగమైనని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డివైడర్ల మధ్యలో కింద పడేసిన బిజెపి జెండాలను సమీకరించి యధా స్దానంలో ఏర్పాటు చేయడంతో పాటు హద్రుఎ రించడం జరిగిందని అన్నారు. రాజకియంగా బలపడుతున్న బిజెపిని ఎదుర్కోలేదా కాషాయం కు ప్రతీకయైన బిజెపి జెండాలను దొంగతనంగా తొలగించడం సిగ్గు చేటన్నారు. కాషాయం జెండాను తొలగించడం అంటేనే హిందూ వ్యతి రేకులని చిల్లర రాజకీయలతో కమలం వికసిచడం ఆగదని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ఆదరణ పెరుగుతుందని జీర్ణించుకోతేక కొందరు అధికార పార్టీ ప్రజాప్రతి నిధులు అనుచరులు ఇంత నిచానికి దిగజారడం వారి విజ్ఞతకే వదిలేస్తు న్నామని అన్నారు. అధికార పార్టీ అరాచకాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ఎవరికి అధికార కట్టపెట్టాలో వారికి తెలుసని ఈ సందర్భంగా అన్నారు.

# ఐనవోలు మండల మాలభేరి కమిటి నియామకం



**ఐనవోలు డిసెంబర్ ప్రభాతవార్త 29** తెలంగాణ రాష్ట్ర మాలభేరి కమిటి జిల్లా కోకన్వీనర్ బన్న యాదగిరి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కిమిటీకి రాష్ట్ర కోకన్వీనర్ మన్నె కరుణాకర్, రాష్ట్ర విభజన విభాగం అధ్యక్షుడు మన్నె హరీష్ నాల్గొన్నారు. ఈ సంధరబంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను దక్కించుకోదానికి పోరాటాలే శరణ్యం అన్నారు. అనంతరం హన్మకొండ జిల్లా, డివిజన్ కమిటీలు నియామకం నిర్వహించడం జరిగిందని హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా ఉసిల్ల రమేష్, ఐనవోలు యువజన విబాగం అధ్యక్షుడిగా అంకూస్ వీరస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడిగా కురవి నర్సింగారావులను ఎన్నకోవడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల వైస్ ఎంపిపి తంపుల మోహన్, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ సడవలి రావు, మాలభేరి సభ్యులు తదితరులు సాల్గొన్నారు.

## వరి చిరు సంచులు పంపిణీ



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 29:** కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ ఆద్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ప్రాంతీయ వ్యవసాయం పరిశోధన స్థానం వరంగల్ రూపోందించిన వరి సరి సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వరంగల్1119, వరంగల్1246 వరి రకాల చిరు సంచులను ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా.రాజన్న పంపిణీ చేశారు. వరంగల్1119, వరి రకం 115రోజుల పంట కాలంలో గింజ సన్నగా ఉండి ఎకరానికి 26నుండి 28క్వింటాల్ల దిగుబబి ఇస్తుందని తెలిపారు. వరంగల్1246 వరి రకం 125రోజుల పంట కాలంలో గంజ సన్నగా ఉండి ఎకరానికి 30నుండి 33 క్వింటాల్ల దిగుబడి ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.శశాంక్, డా.సాయికిరణ్. డా.గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన ఉత్సవాలకు దరఖాస్తుకు ఆహ్వానం



**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 29:** యువజన ఉత్సవాలకు యువతీ యువకులకు దరఖాస్తులు జిల్లా యువ జన క్రీడల శాఖ అధికారి కోరడమైనది. వచ్చే నెల 4న హన్మకొండ జిల్లాలో నెహ్రూస్టేడియంలో జరిగే జిల్లా స్దాయి యువజన ఉత్సవాలకు జిల్లా పరిధిలోని వాసులను 15నుండి 29సంవత్సరాల మధ్య వయసులను కళలను ప్రోత్సహించేందుకు కళా నైపుణ్యాలను సాంస్కృతిక సాహిత్య నైపుణ్యాలను వెలికి తీయడానికి జిల్లా స్దాయి పోటిలు నిర్వహించి పోటిల్లో గెలుపొందిన వారిని రాష్ట్ర స్దాయి పోటిలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల భీమదేవరపల్లి మండల పరిధి యువతీ యువకులువచ్చే నెల 3వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంసీడీవో భాస్కర్ తెలిపారు.

## ఉచిత ఆయుష్ మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి



**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 29:** గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ జవహర్ కాలని కమ్యూటి హాల్లో సీనియర్ సిటీజన్స్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆయుష్ మెగా హెల్త్ క్యాంప్ ను బీఆర్ఎస్, పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గారు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఈ మెగా ఉచిత హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ మణింద్రనాథ్, డివిజన్ నాయకులు, వైద్య సిబ్బంది, సిటిజన్ వెల్ఫేర్ నాయకులు, వైద్య సిబ్బంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి

**ఎం.పీపీ మేకల స్వప్నను పరామర్శించిన ఎమ్మెల్యే**



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 29:** ఎల్కతుర్తి మండల ప్రజా పరిషత్ అధ్యక్షు రాలు మేకల స్వప్న నివా సానికి వెళ్లిన హుస్నా బాద్ నియోజక వర్గ శాసన సభ్యులు ఒడితల సతీష్ కుమార్ జడ్పిచైర్మెన్ మారేపల్లి సుధీర్‌కుమార్ నాయకులు ఎంపీపీ మేకల స్వప్న నివాసనికి వెళ్లి ఆరోగ్య పరిస్థిలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఈ సంద్బంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకోని వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని వారు క్షేమంగా ఉండాలని భగవతుని కోరుకుటున్నామని అన్నారు. సతీష్ కుమారుతో పాటు జడ్పిచైర్మన్ డా. మారపల్లి సుధీర్‌కుమార్ సింగిల్‌విండో చైర్మెన్ శ్రీపతి రవిందర్ గైడ్ శేషగిరి పెంచికల్‌పేట కోతుల నడుమ గ్రామాల ఎంపీటీసీ చెవుల కొమురయ్య దేవేందర్‌రావు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనెక్షన్ లేక నిరూపయోగంగా ట్రాన్స్‌ఫార్మర్



**నడికూడ,ప్రభాతవార్త:** 3 సంవత్సరాల నుండి ఈ ట్రాన్స్‌ఫార్మర్‌కు కనెక్షన్ లేకపోవడంతో ఇలా నిరూ పయోగంగానే ఉన్నది.రైతులు దాసరి జయసాగ్,గూడెపు రాజయ్య,సాదు వీరస్వామి వీరి వ్యవసాయ అవసరాలకు సంబందించి ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు.కాని ఇంత వరకు విద్యుత్ అధికారులు కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు తెలుపుతున్నారు.రైతు జయసాగర్ మాట్లాడుతూ విద్యుత్ స్థంభం విరిగి ట్రాన్స్‌ఫార్మర్ మీద పడడంతో విద్యుత్ వైర్లు కాలిపోయాయని అధికారులు చెప్పినట్టుగా ట్రాన్స్‌ఫార్మర్ కోసం గద్దె కట్టుకున్నామని 3 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకు ఈ ట్రాన్స్‌ఫార్మర్‌కు కనెక్షన్ ఇవ్వడం లేదని కనెక్షన్ కోసం పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు.ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ ఇస్తున్నా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో కరెంట్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.వ్యవసాయ బావుల్లో పుష్కలంగా నీరునా ్న సకాలంలో పంటలకు నీరందించలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు రైతుల సమస్యలు పట్టించుకొని ట్రాన్స్‌ఫార్మర్‌కు కనెక్షన్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# జనగామ వార్త



## రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పరీక్షలో వడ్లకొండ విద్యార్థిని ప్రతిభ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా తెలంగాణ గణిత ఫోరం వారు పాఠశాల స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు గణిత ప్రతిభా పోటీలను నిర్వహి



ంచారు. ఈ పోటీలలో జనగామ జిల్లా జడ్పీహెచ్ఎస్ వడ్లకొండకు చెందిన పదవ తరగతి విద్యార్థిని తెలుగు మీడియం విభాగంలో బొల్లం సాహితీ అత్యున్నత ప్రతిభ కనబరిచి హయత్‌నగర్ రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పోటీలలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్ర గణిత ఫోరం వారిచే రూ.2700నగదు పురస్కారం, ప్రశంసాపత్రం మోడల్‌తో సత్కరించబడి జనగామ జిల్లాను రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిపింది. ఈసందర్భంగా విద్యార్థినిని గౌడ్ టీచర్ మల్లవరం శ్రీధర్‌రెడ్డిలను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, సర్పంచ్ బొల్లం శారద, ఎస్ఎంసీ చైర్మన్ బర్ల సిద్దిమల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం, టీఎంఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మూల రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రకుమార్, జిల్లా బాధ్యులు వాసుదేవరెడ్డి, రవీందర్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఇదే విధంగా భవిష్యత్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నతస్థాయిలో నిలువాలని సూచించారు.

## పోచమ్మగుడి నిర్మాణానికి జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి 25వేల విరాళం

*లింగాలఘణపురం, డిసెంబరు29 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని ఎస్సీకాలనీలో నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయం నిర్వాహకుల అభ్యర్థన మేరకు భారస రాష్ట్ర యువనాయకులు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.25వేలు ఆర్థికసాయంగా విరాళంగా ప్రకటించగా గ్రామశాఖ అధ్యక్షులు మోటె వీరస్వామి నిర్వాహక కమిటీ పెద్దలు మిడతపల్లి రామచందర్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో జీడికల్ దేవస్థాన ధర్మకర్తలు కొత్తకొండ గోవర్ధన్, కాటం రాజశేఖర్, వంగ సతీష్, సోమయ్య, జెగ్గం ఆనంద్, దేవాలయ నిర్వాహక కమిటీ సభ్యులు నల్ల మైసయ్య, నల్ల లక్ష్మయ్య, నర్సింగ చంద్రయ్య, నల్ల మల్లయ్య, ఎడ్లజాన్, కత్తుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యల సాధనకు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలి

*రఘునాథపల్లి, డిసెంబరు29 ప్రభాతవార్త :*

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ పాత్రికేయులు ఐక్యపోరాటాలకు సిద్ధమవడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం రఘునాథపల్లి మండలంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంలో అన్ని మండలాల పాత్రికేయులు సమావేశం కావడం జరిగింది. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇళ్లస్థలాలు కేటా యించి ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీచేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఎలాంటి జీత భత్యం లేకుండా సమాజహితమే లక్ష్యంగా అనేక కష్టనష్టాలను ఓర్చుకుని ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యసమస్యల సాధనకు వారధిగా పనిచేస్తూ నిస్వార్థంగా తమవృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్నారు. అయితే నేటికి ప్రభుత్వాల నుంచి సరైన ఆదరణ, ఆర్థిక చేయూత లభించక అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇళ్లస్థలాలను కేటాయించి ఇండ్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో జారీచేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను కేటాయించి ఇండ్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో జారీచేయాలని, జర్నలిస్టులందరికి వారి కుటుంబ సభ్యులతోపాటు ఉచిత కార్పోరేట్‌వైద్యం అందించాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత కార్పోరేట్ విద్య అందించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, చిలుపూర్, జఫర్‌గడ్, లింగాలఘణపురం మండలాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*జఫర్‌గడ్, డిసెంబరు29 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలని ఎంపీపీ రడపాక సుదర్శన్ అన్నారు. మండలకేంద్రంలో ఎమ్మెల్యే సందేశంతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్లస్టర్ ఇన్‌చార్జిలు అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరు కూడా ఎమ్మెల్యే రాజయ్య రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్లస్టర్ ఇన్‌చార్జి వారి క్లస్టర్‌లు వెళ్లి గ్రామశాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపీటీసీ, ముఖ్యనాయకుల సమక్షంలో ఎమ్మెల్యే సందేశంతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అప్పగించాలన్నారు. లక్ష కరపత్రాలను ముద్రించడం జరిగిందని, అవి అందరికి అందేవిధంగా అందు బాటులో ఉన్నాయని, ప్రతీ ఒక్కరు కూడా రానున్న ఎనినకలు దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి, మొగిలి, గ్రామరైతు కోఆర్డినేటర్ కన్న సోమశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికాయల వరుణ్, మండల గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్, నాయకులు అబ్దుల్‌సలాం, నల్లబోయిన రాజు, సోషల్‌మీడియా ఇన్‌చార్జి జోగు వినయ్ పాల్గొన్నారు.



## సిరిసిల్ల రాజేశ్వరికి కొవ్వొత్తులతో అశ్రునివాళి

*జనగామ టౌన్, డిసెంబరు29 ప్రభాతవార్త :*

జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మృతిచెందిన బాల కవయిత్రి సిరిసిల్ల రాజేశ్వరికి గురువారం అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులతో అశ్రునివాళి ఘటించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సుద్దాల హనుమంతు జాతీయ అవార్డు గ్రహీత బాలకవయిత్రి చిన్నారి సిరిసిల్ల రాజేశ్వరి అస్తమయంతో మానవతా సాహితీలోకం చిన్నబోయిందని అన్నారు. చెదరని ఆత్మవిశ్వాసం ఆమె కవిత్వం సృజించారని అన్నారు. నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించిన రాజేశ్వరి జీవితాన్ని వైకల్యం చిన్నాభిన్నం చేసిందన్నారు. ఎక్కడా చెదరని గుండెనిబ్బరంతో కాళ్లను, చేతులుగా మలుచుకుని తన ఆత్మవిశ్వాసాన్ని అక్షరాలుగా నిలబెట్టి ఎన్నో కవితలు రాశారన్నారు. సంకల్పం ముందు వైకల్యం ఎంత.. దృఢచిత్తం ముందు దుర్భష్టం ఎంత.. ఎదురీత ముందు విధిరాత ఎంత.. పోరాటం ముందు ఆరాటం ఎంత.. రాజేశ్వరి రాసిన కవితను గమనిస్తే ఆమె అక్షరాల పనుదు అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహాచారి, కవులు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరచారి, పొట్టబత్తిని భాస్కర్, లగిశెట్టి ప్రభాకర్, గడ్డం మనోజ్‌కుమార్, రంగరాజు ప్రసాద్, చిలుమోజు సాయికిరణ్, బుదారపు లావణ్య, చాపల మహేందర్, గూటం రమేష్, పొట్టబత్తిని శైలజ, సంకటి బాలనర్సయ్య, బషీర్ పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజలు కృషిచేయాలి

### -జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి

*జనగామ టౌన్, డిసెంబరు29 ప్రభాతవార్త :*

పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజలు అందరూ కూడా కృషిచేయాలని జడ్పీచైర్మన్, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో పురపాలక సంఘం, జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జీవ వైవిధ్య విజ్ఞాన ప్రదర్శన, ర్యాలీని జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, అలాగే ప్రజలందరూ కూడా పర్యావరణాన్ని కాపాడేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కౌన్సిలర్ అనిత, పల్లవి, వందేమాతరం ఫౌండేషన్ నాయకులు రాజు, ప్రవీణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు తప్పవు

*లింగాలఘణపురం, డిసెంబరు29 ప్రభాతవార్త :*

సీపీ వరంగల్ ఆదేశాల మేరకు జనవరి 1నుంచి నెంబర్‌ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్, డ్రైవింగ్‌లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే ఆ వాహనాలను సీజ్‌చేసి వారిమీద కేసులు పెట్టి కోర్టుకు తరలించడం జరుగుతుందని లింగాలఘణపురం ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. అలాగే అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీ, ధర్నా చేసిన వారిమీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రమాదాల బారినపడి లేదా ఇతర వేరే కారణాల వల్ల మృతిచెందిన వారి డెడ్‌బాడీలను ఇతరుల ఇంటిముందు గానీ రోడ్డుపైన గానీ పెట్టి డబ్బులు డిమాండ్ చేసిన వారి మీద కూడా కేసులు పెట్టి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. లింగాలఘణపురం మండల ప్రజలు గమనించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని ఆయన తెలిపారు.






## సేవాలాల్ సేనా మండల కమిటీల ఎన్నిక

**-మండల అధ్యక్షునిగా లావుడియా గోపాల్ నాయక్**



**మహముత్తారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

సేవాలాల్ సేనా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ భూక్య సురేష్ నాయక్ అధ్యక్షతన గురువారం మహముత్తారం మండలంలో సేవాలాల్ సేనా మండల అధ్యక్షులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సేవాలాల్ సేనా మండల అధ్యక్షునిగా లావుడియా గోపాల్ నాయక్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలుగా కొర్ర లక్ష్మీ బాయి, యువసేన మండల అధ్యక్షునిగా హట్కర్ దేవ్‌సింగ్ నాయక్, సేవాలాల్ సేనా విద్యార్థి విభాగం మండల అధ్యక్షునిగా జర్పుల చందులాల్ నాయక్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ వాలు నాయక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బోడ పద్మ, జిల్లా కార్యదర్శి జాడీ కీర్తిబాయి, జిల్లా కార్యదర్శులు హట్కర్ కిషన్ నాయక్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు లావుడియా శ్రీధర్ నాయక్, జిల్లా యువసేన అధ్యక్షుడు లావుడియా సతీష్‌లు పాల్గొన్నారు.

## మావోలకు సహకరించ వద్దు



**పలిమెల, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని సర్వాయిపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా గురువారం కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. గ్రామంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. మావోయిస్టుల చర్యల గురించి వివరించారు. మావోయిస్టులకు ఎలాంటి సహయలు చేయకూడదని, ఆశ్రయం కల్పించవద్దని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామస్తులు అందరూ చెడు వ్యసనాలకు, జూదాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసులకు తెలిపి పరిష్కరించుకోవాలని, చట్టాలకు లోబడి ఉండాలని తెలిపారు. ఈకార్య క్రమంలో ఎస్ఐ అరుణ్‌తో పాటు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులపై వ్యక్తిగత ఆరోపణలు సరికాదు..

**మల్హర్‌రావు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

అధికారులపై వ్యక్తిగత ఆరోపణలు సరికాదని తాడిచర్ల ఫారెస్టు సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన మంత్రి రాజమ్మ, రాజబాబు కొద్ది రోజులుగా తమ విధులకు ఆటంకం కలిగించడమే గాక అటవీశాఖ అధికారులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం మానుకోవాలని పేర్కొన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ..2019శాత్రాజ్‌పల్లి గ్రామంలో ఫారెస్ట్ ప్లాంటేషన్ పెడితే 824మొక్కలను పీకినట్లుగా తెలిపారు. దీంతో వారిపై పోలీసు ఫిర్యాదు చేసి ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసినందుకు స్థానిక తహశీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. కొన్ని రోజులకు రీప్లాంటింగ్ చేశామని తెలిపారు. 2020డిసెంబర్‌లో మళ్లీ మొక్కలను పీకినట్లుగా తెలిపారు. దీంతో వారిపై కోర్టులో బీవార్ చేసి, పోలీసులకు సమాచారం ఇచ్చినట్లుగా తెలిపారు. అప్పటి నుండి అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు చెప్పారు. భూమి మీదైతే సర్వేకు సిఫార్సు చేసుకొని సర్వేలో తేలితే తాము స్వచ్ఛంధంగా భూమిని వదిలేస్తామని చెప్పడం జరిగిందన్నారు. హామీకి కట్టుబడకపోగా, ఆర్ఓ ఎఫ్ఆర్ఓలో దరఖాస్తు చేసుకుని సర్వేకు రాలేదన్నారు. ఇటీవల నువ్వులు అలికె క్రమంలో తాము అడ్డుకోవడంతో కోర్టులో కేసు ఉన్నందున కోర్టు కేసు పూర్తిగా తేలేంత వరకు భూమిపై రామని ఒప్పంద పత్రంపై సంతకాలు పెట్టి వీటిని ఉల్లంగిస్తూ వ్యక్తిగత నిరాదారమైన ఆరోపణలు చేస్తున్నట్లుగా తెలిపారు. తాము ఉద్యోగం నీత్యా తప్ప వ్యక్తిగతంగా ఎవరిపై బేధాభిప్రాయాలు లేవన్నారు. వారు మాత్రం కుల చట్టం అడ్డం పెట్టుకొని ఆరోపణలు చేయడం తగదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు.

# దుర్వినియోగ ఫిర్యాదుపై డిఎల్‌పిఓ విచారణ

**-పంచాయతీ రికార్డులు సీజ్..**

**మల్హార్‌రావు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగమైనట్లు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో సర్పంచ్ తన ఇంటిలో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నట్లు, సభ్యుల తీర్మాణాలు లేకుండా సర్పంచ్ సుంకరి సత్యనారాయణ మట్టి రోడ్ల నిర్మాణాలు చేశాడని, గ్రామ పంచాయతీ నిధులు రూ.60వేలు పంచాయతీ కార్యాలయంతో సంబంధం లేని వ్యక్తి ఖాతాలో జమ చేశాడని పలువురు వార్డు సభ్యులు గ్రామంలో పలు అభివృద్ధి చేపడితే బిల్లులకు సహకరించడం లేదని ఆరోపిస్తూ ఈనెల 19న ఉపసర్పంచ్,



వార్డు సభ్యులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎల్‌పిఓ సుధీర్ కుమార్ గురువారం తాడిచర్ల పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో విచారణ చేపట్టి సభ్యుల నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు వెట్టిచాకిరీ ఆరోపణలపై సిబ్బందిని విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పలు వార్డుల్లో పోసిన గ్రావెల్ రోడ్లను స్వయంగా పరిశీలించారు. పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి పంచాయతీ రికార్డులు సీజ్ చేశారు. పంచాయతీలో జరిగిన అవకతవకలపై పూర్తి విచారణ చేపడుతామని తెలిపారు. విచారణలో సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శంకర్, ఉప సర్పంచ్ చంద్రయ్య, వార్డు సభ్యులు బండి స్వామి, కుంట సదయ్య, ఆకుల సది, శ్రీనివాస్, సదానందం, దేవేంద్ర, లావణ్య, భారతి, కో-ఆప్షన్ సభ్యుడు మధుసూదన్ రావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య**

**-ఇప్పలపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక**



మల్హార్‌రావు, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య అన్నారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని ఇప్పలపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీని మండల పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా కావటి రమేష్, ఉపాధ్యక్షునిగా పోచంపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా పంచిక జంపయ్య, కార్యదర్శిగా దుండ్ర చిన్న ఓదేలు, కోశాధికారిగా అందె రమేష్, అధికార ప్రతినిధిగా జంగిడి దుర్గయ్య, సలహదారులుగా కొడారి చిన్న మల్లయ్య, నరేందర్ రెడ్డి, సత్తిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బండారి శంకరయ్య, బత్తుల శ్రీను, కొడారి ఓదేలు, బత్తిని ఓదేలు, సమ్మయ్య, మల్లేష్ ఎన్నికయ్యారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు

**కాటారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ 52సంవత్సరాలు పూర్తి చేసుకొని 53వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గురువారం కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో ఆవిర్భావ వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బొడ్డు కిషోర్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాటాడుతూ..జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో జెండాను ఆవిష్కరించినట్లు, 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ నాటి నుండి నేటి వరకు అనేక విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో విద్యార్థి సంఘాన్ని



బలోపేతం చేయడం లక్ష్యం అని తెలిపారు. ఈకార్యక్రమంలో రాకేష్, స్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ సాగర్ రావు దిష్టిబొమ్మ దగ్ధం



**కాటారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో గురువారం కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గత రెండు రోజుల క్రితం మంచిర్యాల సమావేశానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులసంఘాలు జాతీయ కో-ఆర్డినేషన్ ఛైర్మన్ గోమాస శ్రీనివాస్‌కు స్వాగతం పలికేందుకు ఇందారం వెళ్లగ ప్రేమ్ సాగర్ రావు అనుచరులు దుశ్చర్యకు పాల్పడడాన్ని ఖండిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేసినట్లు సంబంధిత బాధ్యులు తెలిపారు. ఈవిషయమై కుల సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మర్రిపెల్లి మల్లన్న బోనాల జాతర

**కాటారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

జనవరి 1నుండి 2వరకు కాటారం మండలంలోని మర్రిపెల్లిలో గల మల్లన్న స్వామి దేవాలయం వద్ద బోనాల జాతరను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటనలో కోరింది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం సహకరించే దాతలు 7288958580, 9963361149, 9948229242 ఫోన్ నంబర్‌లను సంప్రదించాలని తెలిపారు.

## రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలి

**- మణుగూరు తహశీల్దార్‌కు కాంగ్రెస్‌పార్టీ నాయకుల వినతి**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29ః**

మణుగూరు పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పునఃప్రతిష్ట చేయాలని కోరుతూ.. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కె.నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, కొర్సా ఆనంద్, బోగినేని వరలక్ష్మీ, పెనుగొండ సాంబశివరావు, పల్లపు సంపత్, సోలం శివ, గుండాల శివ, కలబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ప్రవేటీకరణ విధానంను అడ్డుకుంటాం

## సింగరేణి పరిశ్రమను అడ్డుకుంటాం నిరసన దీక్షలో పాల్గొన్న ఎంఎల్ఎ, టీబీజీకేఎస్ నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యేగండ్ర వెంకటరమణారెడ్డి



*భూపాలపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

కార్పొరేట్ సంస్థలకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను ప్రవేటీకరణ చేయటాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా భూపాలపల్లి పట్టణంలో చేపట్టిన సింగరేణి పోరు దీక్ష కార్యక్రమం చేపట్టగా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని బొగ్గు ఉత్పత్తి సంస్థల్లో సింగరేణి సంస్థ అగ్రగామిగా ఉందని, దేశంలో ఎక్కడ లేని విధంగా సింగరేణి కార్మికులతో సంస్థ ముందంజలో పయనిస్తుందని అన్నారు. తెలంగాణ రాకముందు 12 వేల కోట్లుగా ఉన్న సంస్థ నేడు ఏడాదికి 27 వేల కోట్ల టర్నోవర్‌కు చేరిందని గుర్తు చేశారు. సింగరేణి సంస్థను ప్రవేటీకరణ చేయమని ప్రకటించిన పిఎం మోడి రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇందుకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సి న అవసరం సింగరేణి కార్మికులపై ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో టీబీజీకేఎస్, బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డు అధ్యక్షునికి ఘన సన్మానం

*భూపాలపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు బిఆర్ఎస్ అద్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గండి శ్రీనివాస్ గౌడ్‌ను గురువారం మంగళంపల్లి తిరుపతి ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. నాయకులు తాటీ అశోక్‌గౌడ్, గంపల రాములు, పుట్ట రవీందర్, మారేల్ల సేనాపతి, మాడ ప్రతాప్‌రెడ్డి, బేతు రమేష్, జనగాం శ్రీనివాస్, జోరు ఈశ్వర్, పూసాల యుగేంద్రాచారి, సామల హరీష్, మురహరి మహేష్, జోరు రాజ్‌కుమార్, మామిడి రాజయ్య, అమరకొండ బిక్షపతి, ఉడుత తిరుపతి, పుప్పాల దశరధం, బొంతల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధులతో నిర్మించిన పార్కుకు వనమా పేరు ఎలా పెడతారు.?

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కామేష్

*కొత్తగూడెం, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 6వ వార్డులో ఇటీవల నిర్మించిన పార్కుకు ఎమ్మెల్యే వనమా పార్కు అని ఎలా పేరు పెడతారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు., గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 3 దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన రామవరం ప్రాంతంలోని 6వ వార్డులో జవహర్ లాల్ నెహ్రు విగ్రహం ఏర్పాటు చేసుకొని కొంతమంది యువకులు వ్యాయామం చేసేవారని, ఇటీవల ప్రభుత్వం రూ.20 లక్షలకు పైగా కేటాయించిన పార్కు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే త్వరలో జరగనున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సదరు పార్కుకు వనమా పేరుతో బోర్డు ఏర్పాటు చేసేందుకు 50 వేలు ప్రతిపాదనలు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంగా రవిశంకర్, ఆట శ్రీకాంత్, తాటిపాముల హరికృష్ణ, ఆకుతోట పవన్ కల్యాణ్, సంజీవ్‌లు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకలో పాల్గొన్న తాటి

*ములకలపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పాత గంగారం గ్రామంలో వాడే జోగారావు కుమార్తెల ఓణీల వేడుకకు మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షింతలు వేసి తాటి ఆశీర్వదించారు. అనంతరం నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యకక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాండ్ర బుచ్చిబాబు, వాడే శేషగిరిరావు, గాదెగోని వెంకటేష్, కుంజా వినోద్, మహ్మద్ ముతులీఫ్, తాటి రవి తదితరులు పాల్గొన్నారు.

**చిన్నారులను ఆశీర్వదించిన వగ్గెల పూజ**

వాడే జోగారావు కుమార్తెల ఓణీల వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ టీపీసీసీ కోఆప్షన్ సభ్యులురాలు వగ్గెల పూజ గురువారం హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. పాతగంగారం సర్పంచ్ వాడే లక్ష్మి, శేషగిరి, ఎంపీటీసీ సునీత, జగన్నాధపురం సర్పంచ్ భవానీ, జగన్నాధపురం ఎంపీటీసీ మడకం విజయ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు, రాజారావు, ధర్మరాజు, పాల్గొన్నారు.

## రెండు రోజులుగా విధులకు ధుమ్మా

### -నర్సాపురం ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లని ఉపాధ్యాయురాలు

*ములకలపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :*



గత రెండు రోజులుగా ఓ ఉపాధ్యాయులు తన విధులకు దుమ్మా కొట్టడంతో పాఠశాలలో విద్యార్థులు నానా ఇబ్బందులు పడిన సంఘటన మండల పరిధిలోని నర్సాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. నర్సాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇద్దరు ఉపాద్యాయులు 70 మంది విద్యార్థులు, ఆ పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఉంటుంది. ఇద్దరు ఉపాధ్యాయులు అన్ని తరగతుల వారికి విద్యాను బోధించి ఆ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిచగలర అనేది ప్రశ్నార్ధకంగా మారింది. ఇదిలా ఉండగా ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఎం.అనిత గత రెండు రోజులుగా పాఠశాలకు వెళ్లడంలేదు. సంబంధిత విద్యాశాఖ అధికారులకు సైతం ఎలాంటి సెలవు పెట్టకుండా పాఠశాలకు రాకపోవడంతో రెండు రోజులుగా విద్యార్థులకు సరైన విద్య అందకపోవడంతో పాటు వారి భవిష్యత్ దెబ్బతినే ప్రమాదముందని తల్లిదండ్రులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆ పాఠశాలను 'ప్రభాతవార్త' గురువారం సందర్శించగా అక్కడ ఉపాధ్యాయురాలు లేకపోవడంతో ఎస్ఎంసీ చైర్మన్ పామర్తి కృష్ణను అడగ్గా పాఠశాలకు ఆమె రెండు రోజులుగా రాలేదని చెప్పడంతో ఈ విషయమై సంబంధిత పాఠశాల కాంప్లెక్స్ పరిదిలోని హెచ్ఎం భానును వివరణ కోరగా రెండు రోజులగా పాఠశాలకు రాలేదు ఎలాంటి లీవ్ లెటర్ ఇవ్వకపోవడంతో తాను ఆ పాఠశాలకు వెళ్లి పరిశీలించి ఎలాంటి అనుమతి తీసుకోకుండా, సెలవు పెట్టకుండా రెండు రోజులుగా పాఠశాలకు రాకపోవడంపై రిజిష్టర్‌లో నమోదు చేసి ఆ ఉపాధ్యాయురాలికి మెమో జారీచేస్తామని తెలిపారు.

## అయ్యప్పల ఇరుముడిలో పాల్గొన్న ఎడవల్లి

*చుంచుపల్లి, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

మండలంలోని చుంచుపల్లి తండాలో యూత్ కాంగ్రెస్ నాయకులు కోటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్పమాల ధరించిన స్వాములకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పూలమాలలు వేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఎడవల్లి మాట్లాడుతూ... 41 రోజులు నియమ నిష్టలతో కఠోర దీక్షతో పూజలు నిర్వహించిన అనంతరం శబరి బయల్దేరి వెళ్తున్న స్వాములు తగు జాగ్రత్తలు పాటించి మీ రాకపోకల యదు ఆ అయ్యప్ప కృప ఉండాలని వెళ్తున్న స్వాములు అందరూ కూడా అయ్యప్ప స్వామి దర్శనం కనులారా తిలకించి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హరినాయక్, వెంకట్రావ్ నాయక్, రామకృష్ణ, నిరంజన్, మున్న, భూక్యా మోహన్, బోడా హరినాయక్, కోటి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



## సాయిలు ఆశయాలను సాధించాలి: కూనంనేని

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, కార్మికవర్గ శ్రేయస్సు కోసం శ్రమించిన బరిగెల సాయిలు ఆశయాలు సాధించేందుకు నేటితరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సాబీర్‌పాషాలు అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఐ మాజీ రాష్ట్ర నాయకుడు బరిగెల సాయిలు 4వ వర్ధంతి సభ గురువారం రామవరంలోని వీఎంప గ్రౌండ్‌లో సాయిలు స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. తొలుత సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాపసభలో కూనంనేని మాట్లాడారు. సింగరేణి కార్మిక వర్గానికి ఎనలేని సేవలందించడానికి, సీపీఐ, ప్రజా సంఘాల బాధ్యుడిగా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించి ప్రజా సమస్యల పరిష్కరించిన ఘనత సాయిలుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వంగా వెంకట్, వీరస్వామిలు పాల్గొన్నారు.



## జైళ్లో ఖైదీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

**- తెలంగాణ జైళ్లు పరివర్తనా నిలయాలు**

**- ఉమ్మడి వరంగల్ జిల్లా సబ్ జైళ్ల అధికారి గుర్రం విజయ్ డేనీ**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

తెలంగాణ జైళ్లు పరివర్తనా నిలయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా సబ్ జైళ్ల అధికారి గుర్రం విజయ్ డేనీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సబ్ జైలును ఆయన సందర్శించి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖైదీల సంక్షేమానికి భద్రత విషయంలో తెలంగాణ జైళ్లు దేశానికే ఆదర్శమని, వృత్తిపట్ల అంకితభావంతో జైలు సిబ్బంది అహర్నిశలు కష్టపడాలని సూచించారు. ప్రతి నెలకొకసారి జైళ్లలో ఉన్న ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అనంతరం జైళ్లలో ఖైదీలకు కల్పించిన సదుపాయాలను పరిశీలించి ఖైదీ మానసికోల్లాసానికి, శరీర ధారుఢ్యం కోసం ఆటలు, ధ్యానం లాంటి కార్యక్ర మాలతో పాటు విజ్ఞానాన్ని అందచేసే గ్రంధాలయాన్ని కూడా పరిశీలించారు. అదేవిధంగా సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఆయనకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ నర్మెట చంద్రశేఖర్, సిటిజన్ ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ శంతన్ రామరాజు, జైలు సిబ్బంది భిక్షపతి, రవీందర్, నారాయణ, ఇఫ్తికార్ అహ్మద్, వెంకన్న, దూదియా, చాంద్‌పాషా, కడారి కుమార స్వామి, విజయ్ కుమార్, చేనూరి రవి, చీర వెంకన్న, జైపాల్ రెడ్డి, దాసరి నరేష్, వైద్యాధికారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.






## ఈ సంవత్సరం నేరాలను తగ్గించాం

**- ప్రజలు విధిగా పోలీసులకు సహకరించాలి**

**- జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్**

*మహబూబాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నేరాలను పూర్తి స్థాయిలో తగ్గించడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నేరాల సంఖ్యను తగ్గించడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 3488 కేసులను నమోదు చేయడం జరిగిందని, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అదేవిధంగా నేరాల కట్టడిలో ప్రజలు విధిగా పోలీసులకు సహకరించాలని, శాంతిభద్రతల పరిష్కారమే ధ్యేయంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందని, అలాగే గతంలో హత్య కేసులతో పాటు, భూ తగాదాలు, ఎస్సీ, ఎస్టీ, డ్రంక్ అండ్ డ్రైవ్, పిడి యాక్టు, మిస్సింగ్, బైండోవర్, రోడ్డు ప్రమాదాలు, నల్లబెల్లం, గుట్కా, తదితర కేసులు నమోదయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*మహబూబాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

అయ్యప్పస్వామి మాల ధరించిన భక్తులతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీ హరిహరిపుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి సాయంత్రం 6 గంటలకు రావాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఆయన సతీమణి సీతా మహాలక్ష్మిలు గురువారం ఒక ప్రకటన ద్వారా కోరారు.

## డాక్టరేట్ అవార్డు పొందిన చింత ఎల్లస్వామి

*రఘునాథపల్లి, డిసెంబరు29 ప్రభాతవార్త :*

సామాన్య దళిత కుటుంబంలో జన్మించిన రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన చింత ఎల్లస్వామి అంబేద్కర్‌స్ఫూర్తితో విద్యారంగంలో అత్యున్నతమైనటువంటి డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు పరిష్కారాలు, రైతుకుటుంబాల స్థితిగతులు అనే అంశంపై పరిశోధన చేసి థీసిస్ సమర్పించినందుకు చారిత్రక ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ అవార్డును గురువారం ప్రకటించడం జరిగింది. ఈసందర్భంగా ఇబ్రహీంపురం గ్రామం నుంచి డాక్టరేట్ పొందినటువంటి మొట్టమొదటి వ్యక్తి డాక్టర్ చింత ఎల్లస్వామికి గ్రామస్థులు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.




## బాల్యం నుండే విద్యార్థులు సేవా దృక్పథం పెంపొందించుకోవాలి

**- లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పర్శురాములు**

*మహబూబాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

విద్యార్థులు బాల్యం నుండే సేవాదృక్పథం పెంపొందించుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పర్శురాములు అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వోన్నత పాఠశాలలో మహబూబాబాద్ లయన్స్ క్లబ్ ఏర్పాటుచేసిన సిసి కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించి ఉపాధ్యాయులు మర్గదర్శకత్వంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా॥ కె. చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, లయన్స్ క్లబ్ సభ్యులు మాధవపెద్ది వెంకట్ రెడ్డి, అశోక్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, రేగూరి వెంకన్న, రవీందర్, కెఎస్ఎన్ రెడ్డి, పివి ప్రసాద్, నవాబ్, సనాతన చారి, కేశవరావు, కాశీనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు పాలకుర్తిలో పీఎంఈజీపీ పీఎంఎఫ్ఎంఈలపై అవగాహన సదస్సు

*పాలకుర్తి, డిసెంబరు29 ప్రభాతవార్త :*

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం(పీఎంఈజీపీ) ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకాలపై నిరుద్యోగ యువతకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన సదస్సును శుక్రవారం పాలకుర్తిలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీఈవ నల్లానాగిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల నిరుద్యోగ యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొని తమ సందేహాలను నివృత్తిచేసుకుని ఈ సదస్సును విజయవంతం చేయాలని అన్నారు. ఈ సదస్సుకు జనగామ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రమేష్ హాజరవుతారని తెలిపారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన జర్నలిస్టులు

*మరిపెడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

ఇటీవల హైద్రాబాద్‌లో మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకొని తన స్వగ్రామమైన చిన్నగూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామానికి వచ్చిన డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్‌ను మహబూబాబాద్ జిల్లా దళిత జర్నలిస్టులు తన స్వగృహంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి గురువారం పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య క్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొర్రె చిట్టిబాబు, జిన్న లచ్చయ్య, కట్కూరి ప్రసాద్, కిరణ్, శ్రీనివాస్, సహదేవ్, సిలివేరు ఉపేందర్, బొడ్డు అశోక్, మెరుగు సంజీవ, వంకాయలపాటి తిరుమలరావు, శ్రావణ, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల స్థలంలో అక్రమ నిర్మాణాలు

**- అధికారుల కనుసైగల్లో**

**- ఇటీవల కలెక్టర్‌కు విన్నవించిన ఫలితం లేదు**

**- ఆందోళన చెందుతున్న జర్నలిస్టులు**

*కురవి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

గతంలో వివిధ పత్రిక, టివి ఛానల్స్‌లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మండల కేంద్రంలోని సర్వే నెం. 747లో ఉన్న భూమిని సుమారు 15 మంది జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం కేటాయించారు. అయితే గత కొన్ని రోజుల నుండి కొంతమంది రాజకీయ నాయకులతో పాటు ఇతర వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదే విషయంపై గత కొన్ని రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించుకున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఆరు నెలల క్రితం జర్నలిస్టులకు ఇచ్చిన స్థలంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ డబుల్ బెడ్‌రూంల కోసం శంఖుస్థాపన చేశారని జర్నలిస్టులు అంటున్నారు. అయితే ఇదే విషయంపై తహాశీల్దారుతో పాటు సంబంధిత అధికారులను వివరణ కోరితే అలాంటిదేమి జరగదని పొంతన లేని సమాధానం చెబుతూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇచ్చిన ఇంటి స్థలంలో కొంత మంది వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని ఆపి అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.



# బెల్లంపల్లిలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం

**- వైద్యరంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తోంది**
**- రామగుండం మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్లు**
**- తెలంగాణ ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుకుంటాం**
**- రాష్ట్ర వైద్య, ఆరోగ్య,ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు**



*బెల్లంపల్లి, ప్రభాతవార్త :*

బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య,ఆరోగ్య,ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరై, అభివృద్ధి పనులను ప్రారంభించారు. బెల్లంపల్లి ఏఎంసి మైదానంలో స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన బహిరంగసభలో మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. వైద్య రంగంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో రావడం వల్ల, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం వల్లనే అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కావాల్సిన సిబ్బందిని నియమిస్తామని అన్నారు. బెల్లంపల్లికి తలమానికమైన సింగరేణి కార్మికుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. అనేక కంపెనీలను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని అన్నారు. అంతేకాకుండా నాలుగు బొగ్గు బ్లాకులను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. 102 యేండ్ల చరిత్ర ఉన్న సింగరేని దేశంలోనే ఘన చరిత్ర ఉందని, సింగరేణి బ్రతకాలి అంటే బీజేపీ పోవాలని బీజేపీ హఠావో.. సింగరేణి బచావో.. అనే నినాదంతో ముందుకు సాగాలని అన్నారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, బెల్లంపల్లి నియోజకవర్గంలో సీసీ రోడ్ల కోసం రూ.10 కోట్లను మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా ఇబ్బంది చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దానికోసం ఇప్పటికే రాష్ట్రానికి రావాల్సిన రూ.30 వేల కోట్లను నిలిపివేసిందని, కేంద్రంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్, మంచిర్యాల జిల్లా జడ్పి చైర్మెన్ నల్లాల భాగ్యలక్ష్మి-ఓదెలు, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరీ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు లబ్ధిదారులకు 8 కోట్ల డ్వాక్రా రుణాలు, రైతుభీమా చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో నూతన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ వెనుక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రత్యేక ప్రేమ, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నిరంతర శ్రమ ఉందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకే కాకుండా మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల పేద ప్రజలకు వైద్యపరంగా ఇబ్బందులు పూర్తిగా దూరమవుతాయని తెలిపారు. అదేవిధంగా బెల్లంపల్లి నియోజకవర్గ సమస్యలు పూర్తి అవగాహన ఉండి ఆ సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం శ్రమించే ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న ఇతర సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా తాము పూర్తిగా సహాయసహకారాలు అందిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రవీణ్, నియోజకవర్గ ఎంపీలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మెన్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ రైతులు, మహిళలు, ప్రజలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## తొర్రూరు వార్త

# హక్కుల సాధనకోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**- జనవరి 27 నుంచి ఇందిరాపార్కు వద్ద ఆమరణ నీరాహారదీక్ష**
**- బిసి ఎ సాధనకోసం అన్నిసంఘాలు కలిసి రావావాలి**
**- ముదిరాజ్ నేతల పిలుపు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ముదిరాజుల బ్రతుకు చిత్రాన్ని ఆవిష్కరించే బీసీఏ సాధన కోసం రాష్ట్రంలోని ముదిరాజ్ సంఘాలన్నీ రాజకీయాలకతీతంగా ఏకం కావాల్సిన అవసరం ఉందని తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్‌మోహన్‌తో పాటు వివిధ ముదిరాజ్ సంఘాల నేతలు అల్లాదుర్గం సురేష్, సలేంద్ర శివయ్య, కొరివి లక్ష్మణ్, బుల్లెట్ వెంకన్న, రవీంధర్, దిగంబర్, నగేష్‌లు పిలుపునిచ్చారు. గురువారం బీసీ సాధికారత భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు నేతలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడిం చారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా, ఉపాధి అవకాశాల కోసం ముదిరాజులను బీసీ ఎలో చేర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముదిరాజుల సామాజికవర్గం బలంగా ఉన్నప్పటికీ మన సమస్యలను గుర్తించి వాటికోసం ఒక నిర్ధిష్టమైన విధానాలతో ముందుకు సాగకపోవడం వల్లే మన హక్కులు సాధించుకోలేకపోతున్నామని అన్నారు. బీసీ ఎ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27 నుంచి ఇందిరాపార్కు వద్ద ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని జగన్మోహన్ ప్రకటించారు.

ఇందుకోసం జిల్లాల్లో సమావేశాలు నిర్వహించడంతోపాటు వివిధ రాజకీయ పార్టీలకు ముదిరాజులను బీసీఏలో చేర్చే విషయంపై ఉత్తరాలు రాసి ప్రత్యేకంగా వారితో చర్చించడం జరుగుతుందని అన్నారు. గత ఐదు దశాబ్దాల కాలంగా బీసీ ఏ సాధన కోసం పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వాల నుంచి సానుకూల స్పందన రావడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జీవో నెంబర్ 15 ద్వారా ముదిరాజులను బీసీఏలో చేర్చినప్పటికీ ఆ వెంటనే దానిని హైకోర్టు కొట్టివేయగా ఈటెల రాజేంధర్‌తో పాటు ఇతరుల సహకారంతో సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేసినప్పటికీ ఇటీవలనే దానిని సుప్రీంకోర్టు డిస్మిస్ చేసి బిసి కమీషన్‌కు తిరిగి పరిష్కారం కోసం పంపివేసిందని, అది జరిగి రెండు నెలలు గడిచినా ఎవరు దానిపై ఊసెత్తకపోవడం విచారకరమన్నారు. అందరి సహకారంతో ఈనెల 27 నుంచి నిర్వహించే ఆమరణ నిరాహార దీక్షకు అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్నిసంఘాలు ఒకేవేదికపైకి వచ్చి ముదిరాజులు ఎదుర్కొంటున్న బీసీఎ సాధన కోసం సర్కారును నిలదీయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 1970-72 ప్రాంతంలో అనంతరామన్ కమీషన్ సిఫార్సుల ఆధారంగా నేటికి బిసిల రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి తప్పా కొత్తగా ఏ ఒక్క జాతిని కూడా బీసీఏలో చేర్చలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముదిరాజులపై జరుగుతున్న అత్యాచారాలను వీడీసీలు పెడుతున్న ఆంక్షలు కులబహిష్కరణ లాంటి దుర్మార్గమైన చర్యలకు వ్యతిరేకంగా కదలాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన ముదిరాజ్ సంఘ నేతలు యాదగిరి శ్రీనివాస్, లక్ష్మణ్, జానకీరామ్, బిక్షపతి, వెంకటస్వామి, బండి కృష్ణతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొని ఆమరణ నిరాహారదీక్షకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.



# చేపల చెరువులు ఆదివాసీలకే అప్పగించాలి

## తుడుందెబ్బ ఆధ్వర్యంలో రాస్తారోకో

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

మాడా సబ్‌ప్లాన్ ఆదివాసీ గూడాలలో ఉన్న చేపల చెరువులను ఆదివాసీలకే అప్పగించాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ ఆధ్వర్యంలో గురువారం గూడూరు మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు పలు గ్రామాల నుండి గూడూరుకు తరలివచ్చిన ఆదివాసీలు బస్టాండ్ సెంటర్‌లో పెద్దెత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావులు మాట్లాడుతూ మాడా సబ్‌ప్లాన్ క్రింద ఉన్న మైదాన ప్రాంత గ్రామాలలో ఆదివాసీలతో మత్స్య కార్మిక సొసైటీలు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఆదివాసీ గిరిజనులు తమ జీవనభృతి కొరకు పూర్వం నుండి చేపలు పట్టుకుంటున్న చెరువులను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. చేపల చెరువులను కేటాయించడంలో ఆదివాసీలకు అన్యాయం జరిగే విధంగా వ్యవహరించిన జిల్లా మత్స్యశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ఆదివాసీగూడాలలో కూడా సొసైటీలు ఏర్పాటు చేయని చోట వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఐటిడిఎ పిఓ, జిల్లా కలెక్టర్లు స్పందించి చేపల చెరువుల విశయంలో ఆదివాసీలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. తమకు న్యాయం జరగని తీరుకు జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని అన్నారు. రాస్తారోకోకు ముందు అంగడి సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఆదివాసీలు ర్యాలీ నిర్వహించారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాస్తారోకో సమాచారం అందుకున్న ఎస్ఐ సతీష్‌గౌడ్ హుటాహుటిన సెంటర్‌కు చేరుకొని తుడుందెబ్బ నాయకులతో మాట్లాడారు. ముందస్తు సమాచారం లేకుండా రాస్తారోకో చేపడతారంటూ ప్రశ్నించారు. కాగా తుడుందెబ్బ నాయకులు ఈ సందర్భంగా ఎస్ఐకి తమ గోడు వినిపించారు. అనంతరం రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొల్లి సారయ్య, తాటి సునిల్, సోలెం సాగర్, పూనెం ఎర్రయ్య, పూనెం యాకయ్య, బండ నారాయణ, ఐలబోయిన వెంకటేశ్వర్లు, శ్రీరాములు, వాసం వెంకటేశ్వర్లు, జనార్ధన్‌లతో పాటు బానోతు విజయ్ పాల్గొన్నారు.



# నిధులు వాపస్ ఇయ్యకుంటే రాజీనామాలు చేస్తాం!

### గళమెత్తిన గూడూరు మండల సర్పంచ్‌లు
### ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేత
### పనులు చేయం..ట్రాక్టర్లు ముట్టుకోం...

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

కేంద్ర నిధుల వినియోగం విశయంలో తమ ప్రమేయం లేకుండానే ప్రభుత్వం వేరే అవసరాలకు మళ్లించడం అన్యాయమంటూ గూడూరు మండల సర్పంచ్‌లు తమ గళమెత్తారు. తమకు తెలియకుండానే డిజిటల్ కీ సంతకాల ద్వారా డ్రా చేసిన కేంద్ర ప్రభుత్వ నిధులు తిరిగి వాపస్ ఇవ్వకుంటే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామంటూ హెచ్చరించారు. ఈమేరకు మండల సర్పంచ్‌ల పక్షాన పలువురు సర్పంచ్‌లు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం స్పందించకుంటే గ్రామాలలో ఎలాంటి పనులు చేయబోమని, ట్రాక్టర్లు కూడా తెచ్చి మండల పరిషత్ కార్యాలయంలో పెడతామని స్పష్టం చేసారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సి న నిధులు కొన్ని ఇటీవల జమ చేసిన క్రమంలో గూడూరు మండలంలోని గ్రామపంచాయతీలకు కూడా నిధులు జమయ్యాయని, అయితే అధికారుల వద్ద ఉన్న డిజిటల్ కీ సంతకాల ద్వారా ఆ నిధులను వేరే అవసరాలకు మళ్లించారని, ఎలాంటి సమాచారం లేకుండా ఈ చర్యలకు పాల్పడి సర్పంచ్‌లను నిరాశకు గురి చేసారని ఆరోపించారు. ఎన్నో వ్యయ ప్రయాసలు పడుతూ గ్రామపంచాయతీల స క్రమ నిర్వహణకు కృషి చేస్తున్న సర్పంచ్‌లు నిధులు లేక నానా తంటాలు పడాల్సి వస్తున్నదన్నారు. రాష్ట్ర నిధుల వినియోగానికి సంబంధించి జారీ చేస్తున్న చెక్కులు క్లియర్ కావడానికి నెలల తరబడి వేచి చూడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామపంచాయతిలకు పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని, డిజిటల్ కీలను సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు అప్పగించాలని డిమాండ్ చేసారు. 15వ ఆర్థికసంఘం నిధుల వినియోగానికి సర్పంచ్, ఉపసర్పంచ్‌ల నోట్‌ఫైల్ ఆధారంగానే చెక్కులు జారీ చేయాలని, తిరస్కరణకు గురైన ఎస్ఎఫ్‌సి చెక్కుల మొత్తాలను ఆయా గ్రామపంచాయతీల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని, గ్రామపంచాయతీల నుండి జారీ చేసే ట్రెజరీ చెకు ్కలను ఫ్రీజింగ్ పేరుతో ఆపకుండా వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేసారు. తమ డిమాండ్లతో కూడిన మెమోరాండంను మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ కరణ్‌సింగ్‌కు అందజేసారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో పొనుగోడు, అయోధ్యాపురం, బ్రాహ్మణపల్లి సర్పంచ్‌లు నలమాస వెంకన్న, తులసీరాం, పూనెం యాకయ్యలతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌ల పక్షాన వారి ప్రతినిధులు కట్ల విష్ణు, అశోక్, సురేష్, రమేష్, లక్ష్మణ్, మోహన్‌రెడ్డి ఉన్నారు.



# గొల్ల కురుమల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

### ఈనెల 31న తహసిల్ కార్యాలయాల ముందు ధర్నా

*కేసముద్రం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

గొల్ల, కురుమల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తున్నదని ఎఐసిటియు జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న ఆరోపించారు. కేసముద్రంలో గురువారం నిర్వహించిన గొల్ల, కురుమల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండవ విడత గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేసారు. వివిధ సమస్యల సాధన కోసం ఏర్పాటు చేసిన గొల్ల కురుమల ఐక్య పోరాట కమిటి ఆధ్వర్యంలో ఈనెల 31న అన్ని మండలాల్లో తహసిల్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించాలని కోరారు. చెరువు కట్టలు, ఎస్సారెస్పీ కాలువలపై ఉన్న తుమ్మ, వేప చెట్లపై గొల్ల కురుమలకు హక్కు కల్పించాలని, అడవులలో గొ ర్రెలు, మేకలు మేపుకునేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. అటవీశాఖ అధికారులు గొర్రెల కాపర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న క్రమంలో గొర్రెలు, మేకలను మేపేందుకు ప్రతి గ్రామంలో 10 ఎకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేసారు. ఐక్య పోరాట వేదిక నూతన కార్యవర్గంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ముదిగిరి కుమారస్వామి, వేల్పుల వెంకన్న, కార్యదర్శులుగా గోసుల నాగయ్య, గంద్రకోటి యాకన్న, కోశాధికారిగా పయ్యావుల వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా సామల వెంకన్న, కొసని వీరయ్యలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జాటోతు బిచ్చునాయక్ పాల్గొన్నారు.






## పేదల పక్షపాతిగా నిలిచిన ధర్మన్న

*కేసముద్రం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు తన తుది శ్వాస వరకు ఉద్యమించిన మహోన్నత వ్యక్తి ధర్మన్న అని సిపిఐ నాయకులు కొనియాడారు. మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో గురువారం ధర్మన్న




22వ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులతో పాటు జర్మనీలో ఎలక్ట్రో ఇంజనీరింగ్ శాస్త్రవేత్తగా పని చేస్తున్న ధర్మన్న కుమారుడు బి.రంజిత్‌రెడ్డిలు ధర్మన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మన్న తనయుడిగా పుట్టడం తన అదృష్టమని, మహబూబాబాద్ పాత తాలూకా పరిధిలో ప్రజలు ఎందుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రజా ఉద్య మాలు నడిపి ఈ ప్రాంత ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఆయన జీవితం భవిశ్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు నద్దునూరి అశోక్‌స్టాలిన్, జిల్లా, మండల నాయకులు వీరవెల్లి రవి, చొప్పరి శేఖర్, గుండు సోమయ్య, హైమావతి, సార్వతమ్మ, ఉప్పలయ్య, సురేష్, సోమ్లా, వెంకన్న, శ్రీను, వినయ్, నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## 30న విహెచ్‌పిఎస్ జిల్లా సమావేశం

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

వికలాంగుల సమస్యలపై కార్యాచరణ రూపొందించేందుకు ఈనెల 30న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న విహెచ్‌పిఎస్ జిల్లా సమావేశానికి తరలిరావాలని ఆ సంఘం మండల కార్యదర్శి రుద్ర తిరుపతి విజ్ఞప్తి చేసారు. జిల్లా కేంద్రంలోని మండ కొమురయ్య కాలనీలో ఈ జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు29 ప్రభాతవార్త :*

డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వెనుకాల గల సంతోషి క్లినిక్ డయాగ్నస్టిక్స్‌లో గురువారం చిన్నపిల్లలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ కె.శివకుమార్ మాట్లాడుతూ వైద్యశిబిరంలో డాక్టర్ వాసరి నవీన్‌చే చిన్నపిల్లలకు సంబంధించిన జ్వరం, నంజు, దగ్గు, అస్తమా, జలుబు, ఫిట్స్ మొదలగు వ్యాధులపై ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరిగిందని తెలిపారు. నిరుపేదలకు సహాయం చేయాలనే తలంపుతో తమ ఆస్పత్రి తరుపున 15రోజులకొకసారి ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని శివకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కె.క్రాంతికుమార్, రమేష్, రాజేష్, స్వాతి, అజయ్, ప్రదీప్, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిపి

*ఐనవోలు,డిసెంబర్29,ప్రభాతవార్త*

ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీమల్లికార్జునస్వామి జాతర ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ గురువారం పరిశీలించారు.ముందుగా ఆలయానికి చేరుకున్న సిపికి ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వం ్రావు, పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్నాక శేషవస్త్రాలు అందించి తీర్థప్రసాదాలు అందజే శారు.ఆలయానికి నాలుగు వైపులా ఉన్న పారి ్కంగ్ స్థలాలను మామునూర్ ఏసిపి నరేష్‌కుమార్ నాయక్‌తో కలిసి పరిశీలించారు.ఆలయ ఆవరణంలో క్యూలైన్లు,ఎంట్రీ ఎగి ్జట్,పార్కింగ్ స్థలాలు,చెక్ పోస్టుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏసిపి నరేష్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ వచ్చే నెల 13 నుండి ప్రారంభం కానున్న మల్లన్న జాతరలో శాంతిభద్రతలను కాపాడుటకు దాదాపు 400మంది పోలీస్ సిబ్బందితో రెండు షిఫ్ట్‌లో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఆలయ ఆవరణంలో 140 సీసీ కెమెరాలతో పర్యవేక్షించనున్నట్లు చెప్పారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల వాహనాల కోసం 9 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జాతర బందోబస్తులో సీఐలు 12మంది, ఎస్సైలు 34మంది,ఏఎస్సై,హెడ్ కానిస్టేబుల్స్ 78మంది,కానిస్టేబుల్స్ 184మంది,హోంగార్డులు 75మంది,స్పెషల్ ఫోర్స్‌తో పాటు ఏఆర్‌లు ముగ్గురు బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పర్వతగిరి సీఐ అనుముల శ్రీనివాస్,ఎస్సై గుగులోతు వెంకన్న,సర్పంచ్ జన్ను కుమారస్వామి,మాజీ ఆలయ చైర్మన్ మునిగాల సమ్మయ్య,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

**సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందాలి**
**ఆడపిల్లలు తల్లిదండ్రులకు భారం కాకూడదు**
**ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సీతక్క**

*వెంకటాపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండల ఎంపీడీఓ కార్యాలయం లో తహశీల్దార్ అధ్యక్షతన గురువారం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క చేతుల మీదుగా అందజేశారు. ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి రూపాయి పేదవాడికి చేరాలని, దళారులను నమ్మి మోసపోకూడదని ఆమె పేర్కొన్నారు. పెళ్లి జరుగగానే నేరుగా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని, 18 ఏళ్లు నిండిన ఆడ పిల్లలకు మాత్రమే పెళ్లిళ్లు చేయాలని లేకపేతే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఆడ పిల్లలు తల్లిదండ్రులక భారం కాకూడదని, ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర ్పంచ్ చెన్నోజు సూర్య నారాయణ, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీతక్క వెంట ఉన్నారు.



# పోలీసులు అంకితభావంతో పని చేయాలి

**-భూపాలపల్లి డిఎస్‌పి అడ్లూరి రాములు**

*చిట్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేయాలని భూపాలపల్లి డిఎస్‌పి అడ్లూరి రాములు అన్నారు. గురువారం చిట్యాల పోలీస్ స్టేషన్‌ను డిఎస్‌పి రాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. అలాగే పోలీస్‌స్టేషన్ నిర్వాహణ సమస్యలు సైతం సిఐ పులి వెంకట్, ఎస్ఐ కృష్ణప్రసాద్‌లను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు మారు తున్న సమాజానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాత నేరాలపై నిఘా పెంచాలని ప్రధానంగా సైబర్ నేరాలపై ప్రజల్ని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. నిత్యం గ్రామాలలో సందర్శించి శాంతి భద్రతల పరిరక్షణపై అప్రమత్తత పెంచాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై బాధితులకు వెంటనే రశీదులు ఇవ్వాలని తెలిపారు. ప్రధాన ంగా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చొరవ తీసుకో వాలని కోరారు. బాధితుల సమస్యను సావధానంగా విని పరిష్కరించాలని సూచించారు. వారితో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# మా సమస్యలను పరిష్కరించండి

**-ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించిన సర్పంచ్‌లు**

*వాజేడు, ప్రభాతవార్త :*

వాజేడు మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్‌లందరూ ఎంపీడీవోకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ .. 15వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచ్, ఉపసర్పంచ్ నోట్‌ఫైల్ ఆధారంగా చెక్కు విడుదల చేయాలని, ఎస్ఎఫ్‌సీ, జనరల్ ఫండ్, ఎస్‌టీవో ద్వారా రిజెక్టు చేసిన చెక్కుల నిధులను మా గ్రామపంచాయతీ ఖాతాలో తిరిగి జమ చేయాలని కోరారు. డిజిటల్‌కీ మా గ్రామపంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని, ఇంటిపన్నులు లైసెన్స్‌ల ఫీజులు, ఆన్‌లైన్ విధానం కాకుండా పాత పద్ధతిలో గ్రామపంచాయతీ జనరల్ ఫండ్‌లో వేసుకునే విధంగా చూడాలని, ఈ నెల వరకు సర్పంచ్‌ల గౌరవ వేతరం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# పలువురిని పరామార్శించిన ఎమ్మెల్యే డా. సీతక్క

*ములుగు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

ములుగు పట్టణానికి చెందిన ఒరుగంటి రజిత, సూడిది మల్లయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాలను కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమె ్మల్యే డా. సీతక్క గురువారం పరామార్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షు లు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ ప్రసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, కిసాన్ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యాం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టెవాడ తిరుపతి, బోడ రఘు, సతీష్, సృజన్, మల్‌హర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-నగర మేయర్ గుండు సుధారాణి**

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

పారిశుధ్య కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. గురువారం బల్దియా పరిధి నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్‌లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని పారిశుధ్య సిబ్బందికి స్వెట్టర్లు (చలికోట్లు)లను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ప్రస్తుతం చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యం సిబ్బంది రక్షణ కోసం పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆలోచన మేరకు జీడబ్ల్యూఎంసీ చరిత్రలోనే తొలి సారిగా కార్పోరేషన్ తరుపున స్వెట్టర్‌లను పంపిణీ చేస్తున్నామని, బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్లలో ఆయా డివిజన్ 29 ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి సుమారు 3500 స్వెటర్లను అందజేయడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీయంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్ సంపత్ రెడ్డి, జవాన్ సుమన్‌తో పాటుగా స్థానిక నేతలు సదాంత్, పూజారి కుమార్ స్వామి, రాచర్ల జగన్, సురేష్, వాడిక నాగరాజు, సారంగం పాల్గొన్నారు.



# ఆటోకార్మికులకు మొబైల్స్ అసోసియేషన్‌కు అండగా ఉంటా

**-పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

గ్రేటర్ వరంగల్ మహానగరం 27వ డివిజన్‌లోని పోస్ట్‌ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ ఆటో యూనియన్ అడ్డాను తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే ఎజెండాగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. అంతే కాకుండా తాను కార్మికుని బిడ్డనేని ఆటో కార్మికులందరికీ ప్రతి కష్టంలోనూ అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం 28వ డివిజన్‌లోని డాల్ఫిన్ గల్లీ మొబైల్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై గల్లీ యొక్క సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల కార్పోరేటర్లు గందె కల్పన నవీన్ చింతాకుల అనిల్, కార్పోరేటర్ సురేష్ జోషి, వస్కుల బాబు, ట్రాఫిక్ ఎస్సై రావెళ్ల రామారావు, రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, మాజీ కార్పోరేటర్ జారతి

